జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 2 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :288 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

WANTED



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏజెన్సీ/కరస్పాండెంట్ ఇంక్రిమెంట్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 ; సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 ; చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



సిక్కుల గాయాలపై కాంగ్రెస్ మళ్లీ ఉప్పు చల్లింది!

- 1984 అల్లర్ల వార్షికోత్సవం రోజే ఢిల్లీలో ర్యాలీ ఎందుకు?
- కాంగ్రెస్, రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- వేలాది మంది సిక్కులను సజీవ దహనం చేశారు
- బాధితులకు మోదీ ప్రభుత్వం న్యాయం చేసిందని వెల్లడి
- సోనియా గాంధీ ప్రధాని కల నెరవేరదంటూ వ్యాఖ్యలు

ఫలితాలపై ఉత్కంఠ!

- మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ పూర్తి..
- ఏపీలో ముగిసిన మున్సిపల్ పోరు!
- 3న ఓట్ల లెక్కింపు.. అదే రోజు ఫలితాలు
- 92 పట్టణ స్థానిక సంస్థల్లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- సాయంత్రం 5 గంటలకు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం
- విజయవాడ 55వ డివిజన్‌లో రెండున్నర గంటల అదనపు సమయం
- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రతకు ఏర్పాట్లు
- పోలింగ్ సరళిపై 12 జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ సమీక్ష



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 92 పట్టణ స్థానిక సంస్థల్లో ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు, ఫిర్యాదులు మినహా పోలింగ్ ప్రక్రియ సాధారణంగా సాగినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్‌లో బ్యాలెట్ పేపర్‌పై గుర్తుల ముద్రణలో తలెత్తిన సమస్య కారణంగా పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. - మిగతా 3లో

ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్!



- పులివెందులలో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్
- 70 పోలింగ్ కేంద్రాల్లో వైసీపీ ఏజెంట్లను అడ్డుకున్నారని ఆరోపణ
- ఆర్వో కార్యాలయం ఎదుట ఏజెంట్లతో కలిసి బైఠాయింపు
- ఎన్నికల ప్రక్రియను రద్దు చేసి మళ్లీ పోలింగ్ జరపాలని వినతి
- రీపోలింగ్ జరిగితేనే ఓటు వేస్తానని స్పష్టీకరణ

పులివెందుల

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అనుమతించలేదని, ఓటర్లను అడ్డుకున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని ఆరోపిస్తూ తాను ఓటు వేయకుండానే వెనుదిరిగారు. పులివెందుల మున్సిపాలిటీలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రీపోలింగ్ - మిగతా 3లో



ప్రతి క్షణం యుద్ధానికి సిద్ధంగా ఉండాలి!

- వాయుసేనను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం
- కొత్త చీఫ్ ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ స్పష్టీకరణ
- స్వదేశీ యుద్ధ విమానాలు, ఆయుధ వ్యవస్థలకు పెద్దపీట
- డ్రోన్లు, ఏఐ, సైబర్ దాడులను ఎదుర్కొనేలా సన్నద్ధత
- త్రివిధ దళాల మధ్య సమన్వయానికి ప్రత్యేక ప్రాధాన్యం

పట్టాలెక్కేందుకు భారత్ తొలి బుల్లెట్ రైలు సిద్ధం!

- వచ్చే ఏడాది మే-జూన్‌లో ట్రయల్ రన్..
- ఢిల్లీ-వారణాసి మధ్య 3.5 గంటల్లో ప్రయాణం
- స్వదేశీ బుల్లెట్ రైలు తయారీ దృశ్యాలు విడుదల
- పరీక్షల అనంతరం ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం
- వడోదర-ముంబై ప్రయాణం గంటన్నరలోనే!





జ్ఞానేశ్ కుమార్‌కు జైలు తప్పదు!

- మోదీ, షాలకు పదవులు రావడానికి ఆయనే కారణం
- సీఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు.. ఎన్నికల వ్యవస్థను ధ్వంసం చేశారు
- ఓట్ల చోరీతోనే బీజేపీ విజయాలు సాధించిందని వ్యాఖ్య
- అదానీ ప్రయోజనాల కోసమే కేంద్రం పనిచేస్తోందని ఆరోపణ
- రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమి పిలుపు

అర్నబ్ తుపాను నష్టం రూ.4,764 కోట్లు!




- కేంద్ర బృందానికి ప్రాథమిక నివేదిక అందించిన రాష్ట్ర ప్రభుత్వం
- 3.75 లక్షల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం
- 9 మంది మృతి.. 81 వేల మందికి పునరావాసం
- విద్యుత్ రంగానికి రూ.1,233 కోట్ల నష్టం
- రహదారుల పునరుద్ధరణకు రూ.1,623 కోట్లు అవసరం
- బాధితుల సహాయార్థం ఎన్‌డీఆర్ఎఫ్ రూ.5.01 కోట్ల విరాళం

అమరావతి

అర్నబ్ అతితీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. అక్టోబరు 26 నుంచి మూడు రోజుల పాటు 16 జిల్లాలపై ప్రభావం చూపిన తుపాను కారణంగా వివిధ రంగాలకు మొత్తం రూ.4,764 కోట్ల నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికను శనివారం కేంద్ర బృందానికి అందజేసింది. తుపాను కారణంగా వేర్వేరు ఘటనల్లో తొమ్మిది మంది మృతి చెందగా, లక్షలాది మంది ప్రజలు ప్రభావితమయ్యారు. వ్యవసాయం, ఉద్యానవనాలు, మత్స్య, విద్యుత్, రహదారులు, గృహ నిర్మాణం తదితర రంగాలకు - మిగతా 3లో


రెచ్చగొట్టినా సంయమనం కోల్పోవద్దు!

- కూటమి శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- పోలింగ్ శాతం పెంచేందుకు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలి
- వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేలా సహకరించాలి
- ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- అవాంఛనీయ ఘటనలపై వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలి



అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ వేళ కూటమి శ్రేణులు సంయమనం పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రత్యర్థులు రెచ్చగొట్టేలా, కుట్రపూరితంగా వ్యవహరించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సహనం కోల్పోవద్దని స్పష్టం చేశారు. పోలింగ్ సరళి, క్షేత్రస్థాయిలో పరిస్థితులపై కూటమి పార్టీల ముఖ్యనేతలు, కార్యకర్తలతో ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. పోలింగ్ శాతం పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని చంద్రబాబు తెలిపారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో పోలిస్తే ఈసారి ప్రజల్లో మంచి స్ఫూర్తి కనిపిస్తోందన్నారు. కొన్ని మున్సిపాలిటీల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉందని - మిగతా 3లో



ఓటమిని జీర్ణించుకోలేక కుట్రలు!

- ఎన్నికల్లో ఓటమితో రాజ్యాంగ సంస్థలపై విమర్శలు
- రాహుల్ గాంధీపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్ర ఆరోపణలు
- కాంగ్రెస్‌లో వంశపారంపర్య పాలన కొనసాగుతోందని విమర్శ
- 1984 సిక్కుల ఊచకోతపై కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- 'లోక్‌తంత్ర్ బచావో.. అరాచక్ హటావో' పేరుతో బీజేపీ పాదయాత్రలు

ఓట్ల చోరీతోనే బీజేపీ విజయాలు..

ఎన్నికల సంఘంపై ఇండియా కూటమి ధ్వజం!

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్

మోదీని సాగనంపి రాజ్యాంగాన్ని కాపాడాలని ఖర్గే పిలుపు



పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ విస్తృత పర్యటన

ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు

ఎన్నికల ప్రశాంతతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్పీ ఉమామహేశ్వర్



బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా చీరాల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదివారం స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను, పోలింగ్ సరళిని పరిశీలించారు.చీరాల పట్టణంలోని శృంగారపేట మున్సిపల్ ప్రైమరీ స్కూల్, పేరాల ఏఆర్ఎం హైస్కూల్, మెయిన్ రోడ్డులోని ఎన్.ఆర్. అండ్ పి.ఎం. హైస్కూల్, యానాది కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్, హరిప్రసాద్ నగర్ కమ్యూనిటీ హాల్ తదితర కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసేలా చూడాలని, పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కేంద్రాల పరిసరాల్లో వంద మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరూ ఉండకుండా పర్యవేక్షించాలని, తనిఖీల అనంతరమే ఓటర్లను లోపలికి అనుమతించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చీరాల, రేపల్లె మున్సిపాలిటీల్లో ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. చీరాల పట్టణంలో బందోబస్తు కోసం 19 రూట్ మొబైల్ వాహనాలు, 14 స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలతో పాటు అదనపు రిజర్వు పోలీసు బలగాలను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. చీరాలలోని 44 వార్డులు, రేపల్లెలోని 35 వార్డుల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు నిరంతర నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే సమీపంలోని పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని, అవసరమైతే జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్ కంట్రోల్ రూమ్ 8333813228 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందిస్తారని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేలా వ్యవహరించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ ఎల్.సుధాకర్, చీరాల డీఎస్పీ ఎం.డి.మోయిన్, ఏఆర్ డీఎస్పీ పి.కృష్ణంరాజు, ఎస్బీ ఇన్స్పెక్టర్ జి.నారాయణ, సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ అలుపెరగని పోరు

సీపీఐ అభ్యర్థులకు అండగా నిలవండి!
గిరిజన హక్కుల కోసం గళమెత్తిన సీపీఐ
ప్రజా పోరాట యోధులను గెలిపించండి!
పరిహారం నుంచి పోడు పట్టాల వరకు
ప్రజల పక్షాన సీపీఐ పోరుబాట!

ఎటపాక, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా నిరంతరం పోరాడుతున్న సీపీఐ అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఎటపాక మండలం గన్నవరం, కృష్ణవరం గ్రామాల్లో సీపీఐ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. కృష్ణవరం ఎంపీటీసీ సీపీఐ అభ్యర్థి సున్నం పున్నమ్మ కంకి కొడవలి గుర్తుకు, జెడ్పీటీసీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాకా కామేశ్వరి పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. నిర్వాసితులకు రావాల్సిన పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన పరిహారం అందేవరకు సీపీఐ ప్రజల పక్షాన నిలిచి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

గిరిజనుల హక్కుల కోసం నిరంతర పోరు

గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, మారుమూల గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, వారి హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమించే అభ్యర్థులకు ఓటర్లు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.



గుండాలలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరు!

పాత గుండాలలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు



ఎటపాక, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని పాత గుండాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఎంపీటీసీ పరిధిలో చేపట్టిన ఈ ప్రచారంలో మండల పార్టీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలతో మాట్లాడి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొంటూ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎటపాక మండల వైఎస్సార్‌సీపీ కమిటీ సభ్యులు, గుండాల ఎంపీటీసీ పరిధిలోని స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జిన్నూరులో కూటమి ఎంపిటిసి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం.



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 30. పాలకొల్లు నియోజకవర్గంలో పరిధిలోని పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పెన్మత్స విజయ భవాని, గుబ్బల శ్రీరామ్ లు శనివారం కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం జరిపారు.జిన్నూరు మెయిన్ రోడ్, నర్సరాజు నగర్ నర్సింహారావు పేట ప్రాంతాలలో ఓటర్లను కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి కూటమి అభ్యర్థులను ఎంపిటిసి ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కూటమి నాయకులు పెన్మత్స గోపాలరాజు పెన్మత్స కాశీ రాజు యలకల శ్రీనివాస్ పితాని వెంకట్ వల్లూరి ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోడూరు -2 ఎంపీటీసీ కూటమి అభ్యర్థి దొంగ



సూర్య ప్రసాద్ ప్రచారం. పోడూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 1. పోడూరు మండలంలో కూటమి జడ్పీటీసీ ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. పోడూరు-2 ఎంపీటీసీ కూటమి అభ్యర్థి దొంగ సూర్య ప్రసాద్ కూటమి నాయకులతో కలిసి ఆదివారం పోడూరు -2 పరిధిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం విస్తృతంగా జరిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలును చూసి కూటమి అభ్యర్థి గా ముందుకు వచ్చిన తనకు విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు.కూటమి నాయకులు రుద్రరాజు సుజాత, యస్ జయరామకృష్ణ, రుద్రరాజు రవి తదితర నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

గ్రామాల్లో కూటమి ప్రచారానికి విశేష స్పందన. పల్లెల్లో పర్యటించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గంలో కూటమి ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశ న నరేంద్ర వర్మ రాజు బాపట్ల మండలంలోని మూలపాలెం, జిల్లెళ్లమూడి, గోపాపురం, పూండ్ల, మర్రిపూడి, ఈతేరు, చుండూరుపల్లి, గుడిపూడి, భర్తిపూడి, అప్పికట్ల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యకర్తల నినాదాలు, ప్రజల సందడితో పల్లెల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. పలుచోట్ల మహిళలు, యువకులు ఉత్సాహంగా ప్రచారంలో భాగస్వాములయ్యారు.ఈ ప్రచార కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జెడ్పీటీసీ కూటమి అభ్యర్థి చుక్క నర్మద, ఎంపీటీసీ, ఎంపీపీ అభ్యర్థి మున్నం ఏడుకొండలరెడ్డి పాల్గొన్నారు. అలాగే అప్పికట్ల ఎంఎ పీటీసీ అభ్యర్థి బెజ్జం బాజీ, జిల్లెళ్లమూడి అభ్యర్థి దండమూడి మరియమ్మ, పూండ్ల అభ్యర్థి మొద్దు సాంసోను, మర్రిపూడి అభ్యర్థి కాగిత లక్ష్మీ సుప్రజ, గుడిపూడి అభ్యర్థి యంపరాల సుందరమ్మతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థించారు.గ్రామాల్లో లభిస్తున్న స్పందన కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని నాయకులు ప్రజలను కోరారు.

జగ్గవరంలో వైసీపీ సీపీఎం అభ్యర్థుల ఇంటింటి ప్రచారం హోరు!

జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబు, ఎంపీటీసీ అభ్యర్థి నస్కురి కామేశ్వరిని గెలిపించడమే లక్ష్యంగా ముమ్మర ప్రచారం



కూనవరం నవంబర్ 1. (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) జగ్గవరం: పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కూనవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబు, చూచిరేవులగూడెం సీపీఎం ఎంపీటీసీ అభ్యర్థి నస్కురి కామేశ్వరి కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో తమ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా గ్రామంలోని ఓటర్లను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా అభ్యర్థులు తమకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

జగన్ పాలనలో చేసిన మేలు.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న కోన రఘుపతి



బాపట్ల, నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కర్లపాలెం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సమ్మెటవారిపాలెం, పేరలి, పెద్దగొల్లపాలెం, పెరలిపాడు, తుమ్మలపల్లి, నర్రావారిపాలెం, పెదపులుగువారిపాలెం గ్రామాల్లో ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు. స్థానిక సంస్థల్లో ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందని కోన రఘుపతి పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు, అభ్యర్థులతో కలిసి ఆయన ప్రచారం కొనసాగించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

రెండు పార్టీల మధ్య ఘర్షణ. వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దిన పోలీసులు

నవీన విద్యానికేతనం, రెడ్డిపాలెం హైస్కూల్ కేంద్రాల్లో పోలింగ్ సరళి పరిశీలన



గుంటూరు నవంబర్ 1 (ప్రజా జ్యోతిప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గుంటూరు జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదివారం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లతో పాటు పోలింగ్ జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గుంటూరు--అమరావతి రోడ్డులోని నవీన విద్యానికేతనం ఇంగ్లీష్ మీడియం స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సమయంలో రెండు పార్టీలకు చెందిన వ్యక్తుల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. వెంటనే స్పందించిన పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనకు సంబంధించి విధుల్లో ఉన్న ఎస్ఐను వివరాలు అడిగి తెలుసుకున్న ఎస్పీ, తిరిగి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం రెడ్డిపాలెం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ ప్రక్రియను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు నిర్దేశిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ ముగిసే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా శాంతిభద్రతలను పరిరక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇప్పటివరకు నగరంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని వెల్లడించారు.

గౌరింపేటలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ ఇంటింటా ప్రచారం

--హారతులు పట్టి ఘన స్వాగతం పలికిన మహిళలు..

--ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న గ్రామ ప్రజలు



కాకినాడ జిల్లా అక్టోబర్ 01(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) శంఖవరం మండలం గౌరింపేట గ్రామంలో జడ్పీటీసీ, ఎంపీపీ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ కూటమి టీడీపీ అభ్యర్థి కంచిబోయిన శ్రీను, ఎంపీపీ కూటమి జనసేన అభ్యర్థి మేడిశెట్టి బాబీలకు మద్దతుగా గ్రామంలో ఇంటింటా పర్యటిస్తూ ఓటర్లను కలిసి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు .ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్‌కు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు సైతం ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి అభ్యర్థుల తరపున మద్దతు కోరుతూ సాగిన ప్రచారంతో గౌరింపేటలో ఎన్నికల సందడి నెలకొంది. కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడాలని నాయకులు ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీతాపురంలో కూటమి అభ్యర్థి రాఘవయ్యకు మద్దతుగా ఇంటింటా ప్రచారం!

సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



ఎటపాక, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధిష్టానం, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఎటపాక మండలం త్రిపురపెంటవీడు ఎంపీటీసీ కూటమి అభ్యర్థి పూసం రాఘవయ్యకు మద్దతుగా సీతాపురం గ్రామంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా త్రిపురపెంటవీడు ఎంపీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూసం రాఘవయ్యకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా స్థానికులతో మమేకమవుతూ తమ అభ్యర్థికి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో బాచినేని మల్లేశ్వరరావు, అపక రాంబాబు, పూరేటి వెంకటేశ్వర్లు, దుద్దుకూరు సతీష్, నాలాజల వెంకన్న, పూసం నాగేశ్వరరావు, సరేల వెంకటేశ్వరరావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోడూరు మండలం కూటమి జడ్పిటిసి అభ్యర్థి మోటార్ సైకిల్ ర్యాలీ



పోడూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం నవంబర్ 1. పోడూరు మండలంలో కూటమి జడ్పిటిసి అభ్యర్థి ఆదివారం పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలంలోని మూడు గ్రామాలలో వందలాదిమంది కూటమి నాయకులతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీతో విస్తృతమైన ఎన్నికల ప్రచారం జరిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కూటమి జడ్పిటిసి అభ్యర్థి దాసరి మిస్సమ్మ కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు వేడంగి -1.యడ్ల మహాలక్ష్మి, వేడంగి 2 కొండేటి మంగతాయారు జిన్నూరు ఎంపీటీసీ కూటమి అభ్యర్థులు పెన్మత్స విజయ భవాని, గుబ్బల శ్రీరామ్, మట్టపర్రు ఎంపిటిసి కూటమి అభ్యర్థి యాండ్ర అంజలీదేవి, మండల నియోజకవర్గ కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచార రథంలో అధివాదం చేస్తూ ముందుకు సాగగా వెనుక వందలాదిమంది కూటమి నాయకులు కార్యకర్తలు ఎన్నికల నినాదాలు చేస్తూ సాగారు. వేడంగి కొత్త వంతెన వద్ద నుండి బయలుదేరిన ర్యాలీ వేడంగి నుండి వేడంగి పాలెం, జిన్నూరు, మట్టపర్రు గ్రామాలలో అన్ని వీధుల లోను సాగింది. టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు పాలవలస తులసిరావు కుక్కల మునీంద్ర రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఇనుకొండ రంగారావు ఎ యం సి చైర్మన్ కోడి విజయభాస్కర్ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు జనసేన నాయకురాలు రియా, మైగాపుల పద్మజ ఆయా గ్రామాల బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు గ్రామ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

కింతలిలో పైడి రాజేశ్వరి ఎన్నికల ప్రచార జోరు

– ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ మద్దతు అభ్యర్థన





పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం కింతలి ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పైడి రాజేశ్వరి ఎన్నికల బరిలో నిలిచారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆమె గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ తనకు ఓటు వేసి ఆదరించాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి పైడి నాగభూషణం సతీమణి అయిన పైడి రాజేశ్వరి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తుండటంతో పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు.గ్రామంలోని ప్రధాన వీధులు, వివిధ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకుతుండగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అభ్యర్థి ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మద్దతు తెలిపాలని కోరారు

కూనవరంలో సీపీఐ ప్రచార హోరు.. గుజ్జా మోహన్‌రావు గెలుపే లక్ష్యంగా మహిళల కదం!

కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి -- సీపీఐ నాయకుల పిలుపు





కూనవరం: నవంబర్ 1, (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు)కూనవరం మండలంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. సీపీఐ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా మోహన్ రావు విజయమే లక్ష్యంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఆదివారం కూనవరం గ్రామంలో సీపీఐ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి అభ్యర్థి గుజ్జా మోహన్ రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కంకి కొడవలి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గుజ్జా మోహన్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మహిళల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో కూనవరంలో సీపీఐ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గ్రామంలో ఎక్కడ చూసినా సీపీఐ ప్రచార సందడి కనిపించింది. జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధిస్తామని సీపీఐ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే.. అఖండ మెజార్టీ తో నన్ను గెలిపించాలి

వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి



గాలివీడు: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం లో జరిగే ఏకైక(పులికుంట) ఎంపీటీసీ స్థానానికి వైయస్సార్సీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన దేరేంగుల పార్వతమ్మ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. పులికుంట, బోరెడ్డి గారిపల్లి పంచాయతీల పరిధిలోని పలు పల్లెల్లో ఆమె విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు.ఈ సందర్భంగా దేరేంగుల పార్వతమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యంలో జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి ఈ ఎన్నిక ఒక నాంది కావాలని పిలుపునిచ్చారు. ఎలాంటి బెదిరింపులకు లొంగకుండా, ఒక మహిళగా తాను ఎంతో ధైర్యంగా నామినేషన్ వేసి బరిలో నిలిచానని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని బ్రతికించే బాధ్యత ప్రతి ఒక్క ఓటరుపై ఉందని, పూలకుంట పంచాయతీ అభివృద్ధి కోసం, ప్రజల గొంతుకగా నిలిచేందుకు తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక వైయస్సార్సీపీ నాయకులు పి హరినాథ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి, వెంకటనారాయణరెడ్డి,బి గంగిరెడ్డి కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు సంఘీభావం తెలిపారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది..

ఆర్యవైశ్య సంఘం ఘన నివాళి



ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బుపామిడి: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పామిడి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం, చేపట్టిన నిరాహార దీక్ష, చేసిన ప్రాణత్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమైందని గుర్తుచేశారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం, భాషా ప్రాతిపదికన రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యార్థినిపై ఉన్మాది దాడి అమానుషం !

మహిళలు, విద్యార్థుల లైంగిక వేధింపులు అత్యాచారాలు హత్యలు అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం: సురేష్

గుంతకల్లు నవంబర్ 1 (ప్రజా జ్యోతి): అనంతపురం జిల్లా రాప్తాడు లో జడ్పీ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి గోపిక మీద క్లాస్ రూమ్ లో ఉన్మాది హేమంత్ చెట్లను కట్ చేసే రంపముతో విచక్షణారహితంగా దాడి చేసి చంపడానికి ప్రయత్నం చడాన్ని ఈ ఘటనను అడ్డుకోబోయిన మరో విద్యార్థి లక్ష్మీ పైన దాడి చేయడం ఈ అమానుష సంఘటనలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్రంలో మహిళలు, విద్యార్థుల లైంగిక వేధింపులు, అత్యాచారాలు హత్యలు అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా మహిళలు, విద్యార్థుల మీద అనేక రకాలుగా లైంగిక వేధింపులు అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయి. వాటిని నరికట్టడంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందినది. దేశం లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మహిళల మీద జరుగుతు న్న అన్ని రకాల హింసల మీద నంబర్ వన్ స్థానం ఉన్నదని గణాంకాలు తెలుపుతున్నాయి. విచ్చల విడిగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు, గంజాయి దొరుకుతున్న వాటినీ అరికట్టకపోవడం వలన వాటిని సేవించి ఆ మత్తులో మహిళల మీద అనేక రకాల హింసకు ఉన్మాద చర్యలకు పాల్పడు తున్నారు. విద్యార్థి గోపిక , లక్ష్మీ మీద దాడికి పాల్పడిన హేమంత్ ను కఠినంగా శిక్షించాలి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితుడికి వెంటనే శిక్ష వేయాలి, విద్యార్థి గోపిక, లక్ష్మి లకు మెరుగైన వైద్యా న్ని ప్రభుత్వమే అందించాలి, వారి కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సురేష్ డిమాండ్ చేశారు.

తాడివలస ఎంపీటీసీ అభ్యర్థిగా తమ్మినేని హేమలత



పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్ : పొందూరు మండలం తాడివలస ఎంపీటీసీ ఎన్నికల బరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమ్మినేని హేమలత పోటీ చేస్తున్నారు. మండల వైఎస్సార్‌సీపీ వైస్ ప్రెసిడెంట్, తాడివలస గ్రామ మాజీ సర్పంచ్ తమ్మినేని వాసు సతీమణిగా హేమలత రాజకీయ రంగంలో ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. గ్రామస్థాయిలో రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన ఆమె ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల పోటీలో పాల్గొంటున్నారు. తాడివలస గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, స్థానిక అవసరాలు ఎన్నికల ప్రచారంలో ప్రధాన అంశాలుగా ప్రజలతో మమేకమవుతూ తనకు మద్దతు తెలపాలని ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

కూటమి అభ్యర్థి గెలుపు కోసం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రచారం



బుట్టాయగూడెం నవంబర్ 01: –(ప్రజాజ్యోతి): –కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే కూటమి అభ్యర్థులను గెలిపిస్తాయని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు.మండలంలోని అంతర్వేదిగూడెంలో కూటమి అభ్యర్థి కొవ్వాసి మల్లేశ్వరి గెలుపు కోసం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం ప్రచారం చేశారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు అభిమానులు,జనసేన పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు గ్రామంలోని వీధివీధినా పర్యటిస్తూ కూటమి అభ్యర్థి కొవ్వాసి మల్లేశ్వరికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఎన్నికల్లో ఆమెకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పూనెం రాజా, సింగూలూరి ఏసుబాబు, పోతురాజు, కొవ్వాసు మంగరాజు, పద్మరాజు, చిరంజీవి, పున్నారావు, కేరెడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లోమద్యం సేవించడంనేరం!..

ఎస్సైఎస్.కె సాధిక్!..



వరరామచంద్రాపురం, నవంబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి) బహిరంగప్రాంతంలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరంమని, మద్యం సేవించి వాహనం నడపడం వలన తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, ఈ విషయంలో రాజీ పడే ప్రశక్తి లేదని కేసులు నమోదు చేస్తామని, స్టేషన్ ఎస్సై ఎస్.కె. సాధిక్, హెచ్చరించారు. ఆదివారం, ఈ సందర్భంగా ఎస్సై ఎస్.కె సాధిక్, మాట్లాడుతూ ఎవరూ కూడా బహిరంగ ప్రదేశాల వద్ద మద్యం సేవించకుండా, పోలీస్ వారి సూచనలు పాటించాలని సూచించారు. లేని పక్షంలో ఓపెన్ డ్రింకింగ్ కేసులునమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేసులు నమోదు చేసి కోర్ట్ కుహాజరు పరచడం జరుగుతుందని, ఆదివారం,5 ఓపెన్ డ్రింకింగ్ కేసులు చేశామని వివరించారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి -కూటమి జడ్పిటిసీ అభ్యర్థి అక్కమాదేవి



నందవరం, నవంబర్01 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ఇబ్రహీంపురం, కొట్టాల, నదికైరవడి, గ్రామ ఎంపీటీసీ అభ్యర్థి బోయ పారిజాత,జడ్పీటీసీ అభ్యర్థి అక్కమాదేవి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పూలచింత బండే గురుస్వామి, సతీమణి అక్కమాదేవి సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. నందవరం మండల అభివృద్ధి చేయాలంటే అంటే కూటమి ప్రభుత్వమేనని,బీవీ కుటుంబానికి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, శంకరమ్మ, తాయన్న,నరసింహులు, గాలేన్న, ముత్తు,టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు, నవంబర్ 01(ప్రజా జ్యోతి): ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి, సతీమణి శ్రీమతి నిత్య రెడ్డి గారితో కలిసి టిబిపి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

మాటలు తప్ప ఆచరణలేని పాలక ప్రతిపక్ష పార్టీలు

సిపిఎం ద్వారానే మండల అభివృద్ధి



దేవనకొండ మండలంలో పాలక ప్రతిపక్ష పార్టీలు మాటల తప్ప ఆచరణలో చేసింది ఏమీ లేదని ఏళ్లు గడుస్తున్నా రైతులకు సాగునీరులో చిత్తశుద్ధి చూపడం లేదని ఎన్నికలప్పుడే మాట్లాడం ఎన్నికల తర్వాత మరిచిపోవడం ఆయా పార్టీల వంతుగా మారిందని, మండల సమగ్రాభివృద్ధి సిపిఎం ద్వారానే సాధ్యమన సిపిఎం అభ్యర్థులు గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దేవనకొండ మండలంలో జడ్పిటిసి అభ్యర్థి బోయపావనీ ,తెర్నేకల్లో, కోటకొండ ,ఎంపీటీసీ అభ్యర్థులు రవీంద్రబాబు కౌలుట్లయ్య స్వామిల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ప్రచారం నిర్వహించారు ఆ పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ జరిగిన కార్యక్రమంలో ఆయన తెర్నేకల్,నేలతలమరి గుండ్లకొండ ,గుడిమరాళ్ల బంటుపల్లి, బేతపల్లి కోటకొండ గ్రామాల్లో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 సంవత్సరాలుగా సుదీర్ఘంగా హంద్రీనీవా పెండింగ్ పనులు కొనసాగుతున్నాయని దేవనకొండ మండలానికి ఇవ్వాల్సిన 50 వేల ఎకరాల సాగునీరు ఇప్పటికీ ప్రభుత్వాల అధికారుల దయ దక్షిణ్యాల మీద ఆధారపడి ఉందని పంట కాలువ నిర్మాణం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నరనీ, తీవ్ర జయప్రయాసాల కూర్చి రైతులువిసాగునీటిని వాడుకుంటున్నా రని పేర్కొన్నారు కప్పట్రాళ్ల కరివేముల పాలకుర్తి తెర్నేకల్ మధ్య హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేయడంలో పాలక ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం పోయిన తర్వాత ఒక మాట చెబుతూ ప్రజలను మభ్యపెడుతు న్నాయని ఆయన విమర్శించారు తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి పార్టీలు నిత్యం ప్రజలు మోసం చేసి తమ పబ్బం గడుపుకుంటు న్నాయని ఎన్నికల్లో గెలవడం పదవిని తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం పరిపాటిగా మారిందని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం అన్ని హామీలు అమలు చేస్తామని చెప్తున్నా రని ఇది ప్రజలను మోసం చేయడం దగా చేయడమే అని పేర్కొన్నారు ఎంతమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారో చెప్పాలని, మహిళలకు ఆర్థిక సాయం ఏ మేరకు చేశారో చెప్పాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు, పొదుపు మహిళలకు ఇవ్వాల్సిన మొత్తాన్ని ప్రభుత్వాలు వాడుకుంటున్నా యని పేర్కొన్నారు గాలిలో కోటలు కడుతూ ఆచరణలో ప్రజలకు నామాలు పెడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రజల బాధలు కష్టాలు తెలుసుకొని పెరుగుతున్న ధరలు అరికట్టాలని రైతుల గిట్టుబాటు ధర ,సాగునీరు ఇవ్వాలని మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తుగ్గలి పార్టీ మండల కార్యదర్శి శ్రీ రాములు పత్తికొండ పార్టీ మండల నాయకులు దస్తగిరి రంగస్వామి పార్టీ నాయకులు బజారి కెపి రాముడు మహబూబ్బాషా అశోక్ ,సూరి,యూసుఫ్ భాష పాండురంగడు గాజుల శ్రీనివాసులు దొడ్డప్ప సుధాకర్ పరమేష్ లోకయ్య లింగన్న రవీంద్రబాబు ఆయా గ్రామాల ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు

తెర్నేకల్లు ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

"చెప్పాం.. చేస్తున్నాం... స్వాతంత్ర ఉద్యమం ఇక్కడే మొదలైంది

- తెర్నేకల్లుకు ఎంతో చరిత్ర ఉందిజెడ్పిటిసిగా గెలిపిస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తా

- ఎన్నికల ప్రచారంలో దేవనకొండ జడ్పిటిసి అభ్యర్థి డాక్టర్ సాధిక సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విన్నపం

- తనతో పాటు కూటమి ఎంపీటీసీ. 1.వ మరియు 2.వ అభ్యర్థులను కూడా ఆశీర్వదించాలని చేతులు జోడించి కోరిన వైద్యురాలు







దేవనకొండ : 1-11-2026: తెర్నేకల్లు గ్రామానికి ఎంతో చరిత్ర ఉంది.. స్వాతంత్ర సమరం ఇక్కడే మొదలైంది.. బ్రిటిషర్లను తరిమికొట్టిన ఊరు ఇది. అలాంటి ఊరు ఉన్న మండలం నేను పోటీ చేయడం చాలా సంతోషపడుతున్న.. ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి డాక్టర్ షేక్ సాధిక అన్నారు. ఆదివారం ఆమె టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ గారు, జనసేన ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వెంకప్ప, టిడిపి సీనియర్ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్ గారితో కలిసి దేవనకొండ మండలంలోని తెర్నకల్, పుల్లాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. కలిసిన ప్రతి ఒక్కరినీ అవ్వ తాత.. అమ్మ.. అక్క.. అన్న.. అంటూ ఆప్యాయంగా పలకరించి, మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి తనను జడ్పిటిసిగా గెలిపించాలని చేతులు జోడించి అభ్యర్థించారు. ఎన్నికల్లో తనతో పాటు టిడిపి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెర్నేకల్లు గ్రామం పౌరుషాల గడ్డ అని, బ్రిటిషర్లను తరిమికొట్టే స్వాతంత్ర ఉద్యమం ఇక్కడి నుంచి ప్రారంభం కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాంటి గ్రామం ఉన్న మండలం నుంచి తాను జడ్పిటిసిగా పోటీ చేస్తున్నానని, తనను గెలిపిస్తే తెర్నేకల్లు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా మంచినీరు రోడ్లు డ్రైనేజీ సమస్య లేకుండా చూస్తానని అన్నారు. అంతేకాకుండా సిఎం చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారు, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి అక్క గారి సహకారంతో మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యాలు కల్పిస్తానని, గ్రామాల్లో దాహం తీర్చేందుకు ప్రతి గ్రామంలో మంచినీటి వసతి కల్పిస్తానన్నారు. టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ గారు, ఆలూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి వెంకప్ప, టిడిపి సీనియర్ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్ మాట్లాడుతూ దేవనకొండ మండలం అభివృద్ధి సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి జెడ్.పి.టి.సి. అభ్యర్థి డాక్టర్ షేక్ సాధిక తో పాటు టిడిపి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారం, సౌకర్యాలు కల్పించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు, నాయకులు బండిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, నాగేష్, తిమప్ప, బీజేపీ కిరణ్, విరయ్య స్వామి, వెంకట్రాముడు, సుభాన్ ,మస్తాన్, ఐటీడీపి రామాంజి, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు గారు.. జై నారా లోకేష్ గారు, జై వైకుంఠం జ్యోతి అక్క గారు.. జై దేవనకొండ..

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



కౌతాళం, నవంబర్ 01 ప్రజా జ్యోతి నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కౌతాళం మండలంలోని ఆర్యవైశ్య వాసవి మాత దేవస్థానంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారిని స్మరించుకుంటూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆర్యవైశ్య కౌతాళం మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించగా, మండలంలోని ఆర్యవైశ్యులందరూ పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు గారు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే సంకల్పంతో 1952 అక్టోబర్ 19న మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి, 58 రోజుల పాటు దీక్ష కొనసాగించారు. 1952 డిసెంబర్ 15న తన ప్రాణాలను సైతం త్యాగం చేసి అమరజీవిగా నిలిచారు. ఆయన చేసిన మహోన్నత త్యాగం, పోరాట ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అనంతరం 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించింది.తెలుగు జాతి అభ్యున్నతి కోసం, తెలుగు ప్రజల ప్రత్యేక గుర్తింపు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు గారని, ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఆయన ఆశయాలు, సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస శెట్టి, గౌరవ అధ్యక్షులు బండారి వీరభద్ర శెట్టి, కోశాధికారి చల్లా వెంకటేష్ శెట్టి, కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు చల్ల వినయ్ కుమార్ శెట్టి, సభ్యులు చల్ల వెంకటేష్ శెట్టి,హోసామని గోపాల్ శెట్టి విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు భీమయ్య శెట్టి బండారి గురురాజు శెట్టి, ఆర్యవైశ్య సంఘం కౌతాళం మీడియా ప్రతినిధి మంజునాథ్ శెట్టి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం.జై ఆంధ్రప్రదేశ్!

ప్రజల ఆశీర్వాదం... కూటమి అభ్యర్థుల విజయం.. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య





:-అభివృద్ధి కొనసాగింపు.. మనందరి లక్ష్యం...సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్,సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు, యువ నాయకులు సతీష్ నాయుడు మరియు మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు జనసేన మండల నాయకులు రామాంజినేయులు, బిజెపి నాయకులు వెంకన్న,నభీ...

ఆదివారం రోజున కొతాళం మండలం ఉరుకుంద గ్రామం కూటమి తెలుగుదేశం అభ్యర్థిగా బలపరిచిన పెద్ద సిద్దయ్యని మరియు కొతాళం మండల కేంద్రం 1,2 మరియు 3 ఎంపీటీసీ అభ్యర్థులగా లక్ష్మీ(గిరి), స్వామిదాసు మరియు లింగేష్ ని మరియు మా మండల జడ్పీటీసీ అభ్యర్థిగా నేను మీ ఉలిగయ్యని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలని గ్రామ ఇంటింటా ప్రచారంలో ఓటర్ మహాశయులను హృదయపూర్వకంగా విన్నవించుకున్నారు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు చిన్న సిద్దయ్య,సౌద్రి బసవరాజు, నరసింహ స్వామి మూర్తి,కురువ వీరేష్, పట్టణ అధ్యక్షులు డా" రాజనందు,శుభాన్, అయ్యప్ప,బాట రామయ్య, భీమయ్య, శాంత,రంగయ్య, రాజబాబు అయ్యప్ప, నరసన్న, చిరంజీవి, నరసప్ప,సారాయి ఈరణ్ణ,గట్టూరు ఉసేని, పోతులయ్య మహాదేవ, రమేష్ ,ముకన్న,నభీ,రవి,లక్కే గోవిందు,కురువ నాగేష్,వడ్డే ఉసేని,గోపాల్,రేవన్న, గురు, భీమా మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

కాంటూర్ లెక్కలు లేకుండా పోలవరం బాధితులకు ఫ్యాకేజీ ఇవ్వాలి!..









నిర్వాసిత సమస్యలపై నిరంతర పోరాటం!..

వాగులు వంకలుదాటుతూ, పడవలపై ప్రయాణిస్తు ప్రచారజోరు!.

సి.పి.ఎం,పార్టీ!...

వరరామచంద్రాపురం, నవంబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి) పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా సి.పి.ఎం,పార్టీ ప్రాదేశిక ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. మండలంలో సి.పి.ఎం, పార్టీ పోటీఉన్న అభ్యర్థులు, నాయకులు వాగులు, వంకలు దాటుతూ, పడవలపై ప్రయాణిస్తూ నిర్వాసిత గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజామద్దతు కూడగడుతున్నారు. గడపగడపకూ సున్నం రాజులు, (మాస్టర్) ప్రచారం చేస్తూ, వలస ఆదివాసీ గ్రామమైన "నాగేంద్రపురంలో" సీ.పీ.ఎం, ఎం.పీ.టీ.సీ, అభ్యర్థి సున్నం రాజులు, (మాస్టర్) పార్టీ క్యాడర్, నాయకులతో కలిసి వాగులు, వంకలను దాటుకుంటూ గ్రామ ప్రజలను కలిశారు. తమ సమస్యలు తీరాలంటే చట్టసభలు, ప్రజా వేదికల పై పోరాడే విద్యావంతుడైన అభ్యర్థి సున్నం రాజులు, (మాస్టార్)ను అధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. ఆదివారం ఈ సందర్భంగా రాజులు (మాస్టర్) మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురవుతున్న, చిన్న మట్టపల్లి, గుర్రంపేట, చింతరేగుపల్లి, పెద్ద మట్టపల్లి, గ్రామాలకు, భూములకు తక్షణమే నష్ట పరిహారం ప్యాకేజీ మంజూరు చేయాలి. ప్రాజెక్టు ముంపునకు సంబంధించి కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా నిర్వాసిత గ్రామాలు, భూములు అన్నింటికీ పరిహారం అందించాలి. రాజమండ్రి, పాడేరు ప్రయాణాలకు వీలుగా ప్రత్యేక రోడ్లు నిర్మించాలి. ముఖ్యంగా పెద్ద మట్టపల్లి, నుండి నర్సింగ్ పేట వరకు, రేఖ పల్లి నుండి చింతూరు వరకురహదారుల నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించి, నిరంతర బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. వలసఆదివాసి గ్రామాలకు విద్యుత్, మంచినీరు రహదారులు కల్పిస్తామని అధిక మెజార్టీతో సుత్తి కొడవలి గుర్తుకుఓటు వేసి గెలిపించాలని ఓటర్లనుకోరారు. పడవలపై పయనమై!... నిర్వాసితులను పరామర్శించిన కోనాల శేషమ్మ.? మండలంలోని జీడిగుప్ప, సి.పి. ఎం, పార్టీ,వై.సీ.పీ, బలపరిచిన ఎం.పీ.టీ.సీ, అభ్యర్థి కోణాల శేషమ్మ, ప్రచారంలో భాగంగా సీ.పీ.ఎం, పార్టీ,మండల నాయకులు వై. సి.పి, వినూత్న రీతిలో గోదావరి తీరంలో పడవల పై ప్రయాణిస్తూ పోలవరం నిర్వాసిత గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. జీడిగుప్ప,నుంచి పడవలపై వెళ్లిన నాయకులు ప్రాజెక్టు కారణంగా పునరావాస కాలనీల్లో నివసిస్తున్న ఏలూరు జిల్లా నిమ్మలగూడెం, పోచవరం, గ్రామం ప్రజలను నేరుగా కలిసి పునరవాస కాలనీ, వారి క్షేమ సమాచారాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.? కాలనీల్లో కనీసమౌలిక వసతులులేక ప్రజలుతీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యల పై ఎన్నికల అనంతరం కూడా సీ.పీ.ఎం, పార్టీ, నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, నాయకులు హామీ ఇచ్చారు. ప్రజాసమస్యల పై పోరాడే ప్రజాపక్షం సీ.పీ.ఎం,ను గెలిపించాలని, అభ్యర్థుల సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి అధిక మెజార్టీ అందించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకుసత్తిబాబు, కొండారెడ్డి, తుర్రం బాబురావు, సత్యనారాయణ, లక్ష్మణ్, పద్మారావు, సి.హెచ్ సుబ్బారావు, తోపాటు, వై.సీ.పీ, నాయకుల, గోపాల్, పండ రామకృష్ణ, జీడిగుప్ప మాజీ సర్పంచ్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎరుపే ధైర్యం గెలిపే లక్ష్యం!..





ఆకట్టుకుంటున్న సీ.పీ.ఎం,పార్టీ ఇంటింటి ప్రచారం!..

రాజపేటలో ముమ్మరంగా సాగిన పోరుబాట!..

జడ్పీటీసీ అభ్యర్థి కారం సుజాత!..

ఎం.పీ.టీ.సీ, అభ్యర్థి పులి సంతోష్ కుమార్!..

వరరామచంద్రాపురం, నవంబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఎరుపే ధైర్యం, గెలిపే లక్ష్యం, అనే నినాదంతో వి.ఆర్. పురం, మండలంలోని రాజపేట, గ్రామంలో సీ.పీ.ఎం, పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. రాజపేట గ్రామంలో సీ.పీ.ఎం, పార్టీ, బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి కారం సుజాత, శ్రీరామగిరి, ఎం.పీ.టీ.సీ, అభ్యర్థి పులి సంతోష్ కుమార్,లనుఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం, ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన అభ్యర్థులకు, నాయకులకు గ్రామ ప్రజలు ఘన స్వాగతంపలికి "మాఓటుమీకే" అని స్పష్టమైన ధైర్యాన్ని ఇచ్చారు. గతంలో ముంపుపరిధిలో లేని మాగ్రామాన్ని సి.పి.ఎం,పార్టీ చేసిన పాదయాత్ర' ద్వారా సీ.పీ.ఎం, పార్టీ చేపట్టిన, నిరంతర పోరాటాల వల్లే నిర్వాసితుల జాబితాలో చేర్చారని, దాని ఫలితంగానే తమగ్రామ ఇళ్లకు స్ట్రక్చర్ వ్యాల్యూయేషన్ పడిందని గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి, కానీ మా బతుకుల్లో మార్పురావడం లేదు. ఈ ఎర్ర జెండాతోనే మా బతుకులు మారుతాయనే ఆశ మాకు ఉందని, మిమ్మల్ని గెలిపిస్తే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్"అండ్"ఆర్, ప్యాకేజీ కల్పించేలా పోరాడి సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం, మాకు ఉందని ఓటర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జడ్పీ. టీ.సీ, అభ్యర్థి కారం సుజాత,ఎం.పీ.టీ.సీ, అభ్యర్థి పులి సంతోష్ కుమార్, మాట్లాడుతూ, తాము గెలిచినా గెలవక పోయినా ఎల్లప్పుడూ ప్రజా పక్షానే ఉంటామని స్పష్టం చేశారు. 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ యువకుడికి ఆర్ "అండ్"ఆర్ ప్యాకేజీ, అందేం తవరకు అధికారులను నిలదీసి, రాజీలేని పోరాటం చేస్తామని, ఓటర్లకు హామీఇచ్చారు.రేఖపల్లి గ్రామంలోని సి.పి.ఎం, పార్టీ, బలపరిచిన ఎం.పీ.టీ.సీ, చింతకాయల రజిని గెలుపు ఆకాశిస్తూ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు.ఈ ప్రచారంలో భాగంగా చింతకాయల రజిని, మాట్లాడుతూ రేఖపల్లి, గొల్లగూడెం అన్నవరం, ఉమ్మడి వరం, రెడ్డి గుంపు, శుద్ధగూడెం, గ్రామాలను పోలవరం, ముప్పులో చేర్చి నష్ట పరిహారం కల్పించే అంత వరకు మీతరఫున పోరాడి సాధిస్తామని నన్నుభారీ మెజార్టీతో గెలిపిస్తే మీసమస్యలపై పోరాడతానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి, తోడం రాజు,పూనం ప్రదీప్ కుమార్,చీరపు తాత బాబురెడ్డి, చిక్కాలరామారావు, గుండిపూడి లక్ష్మణరావు,గొంది ధారయ్య, కుంజ కన్నయ్య ,సోడి మల్లయ్య, ఆత్మకూరు కాంతారావు, రవివర్మ, సారా పాండురాజు, వేటగాని సూరి, ధారోగు బాబురావు, లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, సీ.పీ.ఎం,కార్యకర్తలు ,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి వైస్సార్సీపీ జడ్పిటిసి అభ్యర్థి ఎన్నికల ప్రచారం.



పాలకొల్లు ప్రజాజ్యోతి నవంబర్ 1. పాలకొల్లు నియోజక వర్గం యలమంచిలి మండలం వైయస్సార్సీపి జడ్పిటిసి అభ్యర్థి సుధారాణి ఎన్నికల ప్రచారం మండలం లోని గ్రామాలలో సాగుతుంది. ఆదివారం యలమంచిలి మండలంలోని కలగంపూడి గ్రామంలో వైఎస్ఆర్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి సుధారాణి, వైస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మి తో కలిసి ఎన్నికల ప్రచారంలో జరిపారు. జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో తమకు విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంఛార్జి గుడాల శ్రీ హరి గోపాల రావు వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు చిలువూరి దత్తాత్రేయవర్మ న్యాయవాది, వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా జయ సరిత మండల వైస్సార్సీపీ నాయకులు బుచ్చిరాజు స్టాలిన్ వినుకొండ ధనలక్ష్మి వినుకొండ రవి పండురాజు స్థానిక నాయకులు, మహిళలు కార్యకర్తలు. ఎన్నికల ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు.

నూలివీడు గ్రామంలో కేశవ్ స్కూల్ దగ్గర సుగవాసి -- మండిపల్లి ఎన్నికల ప్రచార సమావేశం!



గాలివీడు -ప్రజాజ్యోతి తలముడిపి, కొర్లకుంట, పందికుంట, నూలివీడు, చీమలచెరువుపల్లె గ్రామాల నాయకులతో ఆత్మీయ సమావేశం... ఎన్నికల ప్రచారంపై చర్చలు! గాలివీడు మండలంలో ఆదివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ, కూటమి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు అభ్యర్థి శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. దేవరపల్లెలోని ఇరుగులమ్మ ఆలయం వద్ద తలముడిపి, కొర్లకుంట, పందికుంట నూలివీడు కేశవ మోడల్ స్కూల్ దగ్గర జరిగిన గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థాయి ఎన్నికల ప్రచార నిర్వహణ, నాయకులు--కార్యకర్తల సమన్వయం, స్థానిక సమస్యలు, ప్రజల అభిప్రాయాలపై చర్చించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికి తమ అభిమానం చాటుకున్నారు. సమావేశంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.నవంబర్ 5న గాలివీడు గ్రూజ ఎన్నికల నేపథ్యంలో సైకిల్ గుర్తుకు సంబంధించిన ఎన్నికల ప్రచార అంశాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టోకూరు ఎం.పీటీ.సీ సెగ్మెట్ లోసి.పి.ఎం పార్టీ ఎం.పీ.టీ.సీ అభ్యర్థి గమ్మెల దేవన్న విస్తృత ప్రచారం.

గెలుపు దిశగా పయనం.



అనంతగిరిమండలం. నవంబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్ అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. స్థానిక ఎన్నికలలో భాగంగా తోకూరు సెగ్మెట్ లో సి.పి.ఎం పార్టీ తరపు నుండి ఎంపీ.టీ.సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న గెమ్మెల దేవన్న పార్టీ నాయకులతో కలిసి ఆదివారం నాడు గ్రామ.గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. సిపిఎం పార్టీ అభ్యర్థి దేవన్న ప్రచారంతో గ్రామాలలో ఎర్రజెండాలు రెపరెపలాడుతున్నాయి ఎర్రజెండాల దెబ్బకు ఇతర పార్టీల అభ్యర్థులు బెంబేలెత్తిపోతున్నారు. సిపిఎం పార్టీకి ఓటు వేయండి. సమస్యలు. పరిష్కరించుకొండి. అభివృద్ధిని చూడండి మీ ఓటును సక్రమంగా వినియోగించుకోండి అంటూ దేవన్న ప్రజలను నేరుగా కలిసి వేడుకుంటున్నారు. ఈ ఎన్నికలలో సిపిఎం పార్టీ విజయంగా ముందుకెళ్తుంది. టోకూరు సెగ్మెట్ తెలుగుదేశం పార్టీకి కంచుకోట అలాంటి కంచుకోటలో తెలుగుదేశం పార్టీ పోటీలో లేకపోవడం. సి.పి.ఎం పార్టీకి కలిసి వచ్చిందని చెప్పక తప్పదు. తెలుగుదేశం పార్టీకి కేటాయించవలసిన టిక్కెట్టు తెలుగుదేశం పార్టీ అధిష్టానం బి.జె.పి పార్టీకి కేటాయించింది. బి.జె.పి పార్టీ ఆ సెగ్మెంట్లో అంతంతమాత్రంగా ఉంది పెద్ద ప్రభావం ఉండదని స్థానికు ప్రజలు చెప్తున్నారు. వైయస్సార్ పార్టీ పోటీలో ఉన్నప్పటికీ గెలుపు దిశగా దేవన్న ఉన్నారని గెలుపు ఖాయంగా భావించవచ్చని ప్రజలు వారి. వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సి.పి.ఎం పార్టీ నుండి పోటీ చేస్తున్న వ్యక్తి దేవన్న నీతి. నిజాయితీపరుడు. మంచి క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా గ్రామాలలో గుర్తింపు ఉంది. చాలా కాలం నుండి దేవన్న సి.పి.ఎం పార్టీకి సేవలందిస్తూ వస్తున్నారు. ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి దేవన్నను గెలిపిస్తే టోకూరు సెగ్మెట్లో తెలుగుదేశం పార్టీ అడ్రస్ లేకుండా పోతుంది. ఈ విధంగా అనేక సెగ్మెట్లలో టిక్కెట్లు కేటాయింపులో కొన్ని ముఖ్యమైన పొరపాట్లు జరిగి ఉన్నాయి గనుక తెలుగుదేశం పార్టీ కనుమరుగయ్య అవకాశం ఉంది.

గ్రామ గ్రామాన చిగిలపల్లి రామ్మోహన్ ప్రచార హోరు

- నాలుగో ఎంపీటీసీ అభ్యర్థిగా గెలిపించాలంటూ ఇంటింటా ప్రచారం
- సైకిల్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి







పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పొందూరు మండలంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా పొందూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగో ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిగిలపల్లి రామ్మోహన్ ఆదివారం విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ మద్దతుతో బరిలో నిలిచిన చిగిలిపిల్లి రామ్మోహన్ నాలుగో ఎంపీటీసీ పరిధిలోని మేదరవీధి, అగ్రహారం వీధితో పాటు పలు ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న తనకు మద్దతు తెలిపి ఓటు వేసి అభ్యర్థిగా మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రచారానికి వచ్చిన రామ్మోహన్ కు స్థానిక మహిళలు, ప్రజలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నాగవంశం స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్,టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి, మూడో ఎంపీటీసీ అభ్యర్థి కాలేపు శ్రీనివాసరావు, పైడి వాసు, పైడి రాజుగోపాల్, మాజీ ఎంపీటీసీ అనకాపల్లి అనూష రాధా, కాకర్ల సాయి తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టేకులబోరులో కూటమి ప్రచార జోరు బట్టు అరుణకుమారి గెలుపే లక్ష్యం!

కూనవరం-2 ఎంపీటీసీ స్థానంలో జనసేన అభ్యర్థికి మద్దతుగా జనసేన--టీడీపీ--బీజేపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

కూనవరం నవంబర్ 1, (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) కూనవరం మండలం టేకులబోరు (కూనవరం-2) ఎంపీటీసీ స్థానంలో కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి బట్టు అరుణకుమారి విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటిపైకి వచ్చి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ బట్టు అరుణకుమారికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి పార్టీల మధ్య ఐక్యత, నాయకులు--కార్యకర్తల సమన్వయం ప్రచారంలో స్పష్టంగా కనిపించింది. వీర మహిళలు సైతం ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేస్తున్నారు. టేకులబోరులో కూటమి శ్రేణుల ప్రచారంతో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర, టీడీపీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, మాజీ సర్పంచ్ హేమంత్, ఉపాధ్యక్షులు బుడుగుల వీరభద్రం, శ్రీరామ్, ఎల్లాజీ, సాయి, తేజ, మద్ది సాయి, టీడీపీ నాయకులు కట్టం రమేష్, మాజీ సర్పంచ్ కట్టం సునీత, ఎడ్ల రాంబాబు, బండారు శివయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఆలమూరు మండలంలో చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజల నీరాజనం





ఆలమూరు నవంబర్ 1 (ప్రజాజ్యోతి):డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆలమూరు మండలంలో ఆదివారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి పలు గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలమూరు మండల జడ్పీటీసీ అభ్యర్థి తమ్మన శ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చిర్ల జగ్గిరెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు.అనంతరం సంధిపూడి, పినపళ్ల, పెదపళ్ల, గుమ్మిలేరు, మోదుకూరు, నర్సిపూడి, నవాబుపేట, పెనికేరు, కలవచర్ల, ఆలమూరు, జొన్నాడ, మూలస్థానం, బడుగువానిలంక, మడికి, చెముడులంక, చొప్పెల్ల తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, స్థానిక ప్రజలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకున్న చిర్ల జగ్గిరెడ్డి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఆరా తీశారు.

కూటమి ప్రభుత్వంపై విమర్శల వర్షం

ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు, రైతులకు ఇచ్చిన భరోసా, మహిళలకు ప్రకటించిన సంక్షేమ పథకాలు, యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న విధానాలకు మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టు కోవడంలో ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరించాలని అన్నారు.రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, సాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని పేర్కొన్నారు.

అభ్యర్థులతో ఎన్నికల వ్యూహంపై చర్చ

పర్యటనలో భాగంగా జెడ్పీటీసీ అభ్యర్థి తమ్మన శ్రీనివాస్, ఎంపీటీసీ అభ్యర్థులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో చిర్ల జగ్గిరెడ్డి సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని, గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలచట్లలో మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం



(ప్రజా జ్యోతి న్యూస్) ప్యాపిలి: నవంబర్ 1 ప్యాపిలి మండలం కలచట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన వెంకటాంపల్లి తిమ్మయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని టీడీపీ నాయకులు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బత్తుల రమేష్ రెడ్డి ఆదేశానుసారం టీడీపీ గ్రామ నాయకులు గోవింద్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని టీడీపీ కలచట్ల గ్రామ నాయకులు తెలియజేశారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి జడ్పిటిసి అభ్యర్థి తిరుపతయ్య



గోనెగండ్ల, నవంబర్ 01(ప్రజా జ్యోతి):ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో గోనెగండ్ల మండల జడ్పీటీసీ అభ్యర్థి బోయ తిరుపతయ్య, ఎంపీపీ అభ్యర్థి ఎం. మౌనిక గారితో పాటు ఐదుగురు ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.మొదటి ఎంపీటీసీ అభ్యర్థిగా వంకల ఖాజాబీ, రెండవ ఎంపీటీసీ అభ్యర్థిగా సల్వాది సునీత, మూడవ ఎంపీటీసీ అభ్యర్థిగా ఆదిలక్ష్మి, నాలుగవ ఎంపీటీసీ అభ్యర్థిగా నగిరి అక్బర్ అలీ, ఐదవ ఎంపీటీసీ అభ్యర్థిగా డీలర్ పక్రుద్దీన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులు పట్టణంలోని ప్రజలను నేరుగా కలుసుకుని తమను పరిచయం చేసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు, గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

మొదటి రోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతం



బుట్టాయగూడెం నవంబర్ 01:-(ప్రజాజ్యోతి):- జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రశాంతంగా జరిగింది. మొదటి రోజు 195 మంది ఎన్నికల సిబ్బంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి ఎ వి సుబ్బరాయన, ఎంపిడిఓ జ్యోతి తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ఈ నెల 3వ తేదీ వరకు జరుగుతాయని వారు వెల్లడించారు.

శిడగం వారి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.



ఆలమూరు, నవంబర్1(ప్రజాజ్యోతి):రావులపాలెంలోని తేతలి సత్యనారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం శిడగం సత్యనారాయణ (నాయుడు), లలితకుమారి దంపతుల కుమారుడు వెంకట సాయి వినయ్, నాగ కౌసల్యల వివాహ రిసెప్షన్ వేడుక వైభవంగా జరిగింది.ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ చల్లా నానాజీ, చల్లా భూషణం, ఎలుగుబంట్ల సాయిబాబు, ఎలుగుబంట్ల వీరయ్య, కొమ్మిశెట్టి సాయిబాబు, ఆకుల రామకృష్ణ, సకుమళ్ల రాముడు, వెత్సా శ్రీనివాస్, ఎరుకొండ గణేష్, లంకే వెంకటరెడ్డి, నార్ని వీరబాబు, నార్ని సెంథిల్ కుమార్, పాకా శ్రీను (పాస్టర్), పాకా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

కడివేళ్లలో వైఎస్సార్సీపీ ఇంటింటి ప్రచారం
కెఆర్ మురహర రెడ్డి



ఎమ్మిగనూరు, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కడివేళ్ల గ్రామంలో ఎంపీటీసీ-1 అభ్యర్థి మాల పరమేష్‌కు మద్దతుగా వైఎస్సార్సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆశీస్సులతో, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి నాయకత్వంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఆర్. మురహరి రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలుసుకుని వైఎస్సార్సీపీ అభ్యర్థి మాల పరమేష్‌కు ఓటు వేయాలని కోరారు. ప్రచారానికి గ్రామంలో ప్రజల నుంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోటకొండ రంగస్వామి, బోయ పల్లిపాటి కృష్ణయ్య, సీనియర్ నాయకులు పి.బి. శ్రీనివాసులు, కోటకొండ రంగన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ం

బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య కు మద్దతుగా ఎన్నికల ప్రచారం



బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి నవంబర్ 1 బ్రహ్మంగారిమఠం మండల టీడీపీ జడ్పిటిసి అభ్యర్థి శ్రీ నాగిపోగు పుల్లయ్య కు మద్దతుగా బ్రహ్మంగారిమఠం పట్టణంలో ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ మండల టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమం గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేస్తూ, టీడీపీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య ను ఆదరించి గెలిపించాలని కోరారు.

ఇబ్రహీంపురం, నది కైరవాడిలో ఎంపీటీసీ అభ్యర్థి కురవ కోటేశ్వరమ్మ ఎన్నికల ప్రచారం



నందవరం, నవంబర్ 01(ప్రజా జ్యోతి): మండలంలో ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ అభ్యర్థి కురవ కోటేశ్వరమ్మ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇబ్రహీంపురం, నది కైరవాడీ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ఓటర్లను కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఎంపీటీసీగా తనను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోటేశ్వరమ్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీలర్ రాముడు, ప్రకాష్ రెడ్డి శివారెడ్డి శినప్ప,శంకరప్ప, గోవిందు, నరసింహులు చిన్న భీమన్న తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి
రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి సిఐ గోపాలకృష్ణ



చింతూరు నవంబర్ 1 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కు వాహనదారుల భద్రతే లక్ష్యంగా ఆదివారం చింతూరు లో సిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానాలు విధించడమే కాకుండా వాహనదారుల హెల్మెట్లు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల సమయంలో తమ ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు ఇకపై చింతూరు డివిజన్లో వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు లో నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

గ్రామ స్వరాజ్యం కోసం ఫ్యాన్ గుర్తుకే ఓటేద్దాం.జెడ్పీటీసీ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి.





కన్నేపల్లిలో మారుమోగుతున్న ఫ్యాన్ సందడి
- పల్లెల్లో జగనన్నకే జై.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 1,2026,(ప్రజా జ్యోతి న్యూస్.) బ్రహ్మసముద్రం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తుతోంది.పల్లెల్లో మోత మోగుతున్న ఫ్యాన్ గుర్తు,ప్రజలు బ్రహ్మరథం పడుతున్న తీరు చూస్తే వైసీపీకి ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తోంది.వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీవెనలతో,కళ్యాణదుర్గం సమన్వయకర్త,మాజీ ఎంపీ,పీఏసీ సభ్యులు తలారి రంగయ్య ఆశీస్సులతో నేడు కన్నేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దలాపురం,కన్నేపల్లి గ్రామాల లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది.ఈ ప్రచారంలో జెడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి బ్రహ్మసముద్రం మండల అభివృద్ధే లక్ష్యంగా బరిలో నిలిచిన చంద్రశేఖర్ రెడ్డి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోంది.గ్రామాల అభివృద్ధి,మౌలిక వసతులు,పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య పరిష్కారమే నా లక్ష్యం,ఒక్క అవకాశం కల్పించండి అంటూ ప్రజలను అభ్యర్థించారు.అదే విధంగా ఎంపీటీసీ అభ్యర్థి బాధపలప్ప జెడ్పీటీసీ అభ్యర్థితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేసిందని,అన్ని వర్గాల,అన్ని కులాల,అన్ని మతాల వారిని నట్టేట ముంచింది.కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టే సమయం వచ్చింది.కరోనా కష్టకాలంలో కూడా 96% సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న మాత్రమే,మళ్లీ గ్రామాల్లో గ్రామ స్వరాజ్యం రావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా గమనించి ఒకవైపు సూపర్ 6 అంటూ మోసం చేసిన కూటమి ప్రభుత్వం,మరోవైపు కష్టకాలంలో ఆదుకున్న జగనన్న ఓటు వేసేటప్పుడు ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బ్రహ్మసముద్రం మండల అభివృద్ధికి సహకారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు.

ముగ్గురిలో విజేత ఏవరు?..

సమయందగ్గర పడుతున్నకొద్దీ!..
సమీకరణాలు వేగంగా మారుతున్నాయి!..
హోరాహోరీ పోరు తారాస్థాయికిచేరినప్రచారం!..








వరరామచంద్రాపురం, నవంబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి) సమయం దగ్గర పడుతున్న కొద్ది, స్థానిక ఎన్నికల్లో మండలంలో రాజకీయ సమీకరణాలు ఆశక్తిగా మారాయి. సునాయాసంగా గెలిచే స్థానాల్లో గట్టి పోటీ తప్పడంలేదు. అంతర్గత కలహాలు కొంప ముంచెట్లు కనిపిస్తున్నాయి. కూటమి నాయకుల్లో విభేదాలు సద్దు మణిగాయని, వార్ ఒన్ సైడేనని, అద్భుతమైన ఫలితాలు చూస్తామని, కూటమి వర్గాలు చెబుతున్నాయి. కమ్యూని స్టుపార్టీ, సి.పి.ఎం, పార్టీ, ఒంటరి పోరులో దూసుకు పోతుంది. ఏజెన్సీ గ్రామాల్లో పార్టీ సంస్థాగతంగా గట్టి పునాదులతో ఉంది. పైగా గెలవాల నేత పన ప్రతీ కార్యకర్తలలో కనిపిస్తుంది. కసిగాప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా గెలుపుకోసం నువ్వానేనాఅనే రీతిలో ప్రచారం ముమ్మరం చేశారు.7ఎం.పి.టి.సి,స్థానాలు ఉన్న వరరామచంద్రాపురంలో 4 స్థానాలు లక్ష్యంగా మూడు పార్టీలు గట్టిగాప్రచారం నిర్వహిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో ఎం.పి.పి, జడ్పీ. టి.సి, కైవసం చేసుకొని సత్తాసాటెందుకు సిద్ధమయ్యారు. ఎన్నడూ లేని విధంగా మూడు పార్టీలు గట్టిగా పోటీ పడుతున్నారు. జడ్పీ. టి.సి, స్థానం గెలవడం కూటమికి, వై. ఎస్, ఆర్, పార్టీకి అవసరమే ఈ ముక్కోణపు పోటీలో ప్రస్తుతం ఎవరిగెలుపో చెప్పలేని పరిస్థితి? ఏర్పడింది. క్రాస్ ఓటింగ్ కొంప ముంచెట్లు ఉంది?. జడ్పీ. టి.డి, స్థానంకోసం కమ్యూనిస్టు పార్టీ గెలుపు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తుంది.గట్టి బలమైన అభ్యర్థి కారం సుజాతను, బరిలోదింపి సరికొత్త తరహాలో ఊహించని రీతిలో ప్రచారం చేస్తున్నారు. అధికారపార్టీ కి (కూటమి) కి,వై. ఎస్. ఆర్, కాంగ్రెస్, పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తుంది. జడ్పీ.టి.సి,కి ఓటు వేసిన ప్రతీ ఒక్కరూ, ఎం.పి.టి.సి, కి ఓటు వేస్తే, ఎవరి ఓటు వారి, వారి, పార్టీకి ఓట్లు వేసుకుంటే, ఫలితాలు, ఒక రకంగా ఉంటాయి. క్రాస్ ఓటింగ్, బంధువులు, స్నేహితులు, ఈక్వేషన్స్ మారి, తేడా వస్తే ఫలితాలు, మరోరకంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ అర్థం కాని విషయం ఏంటంటే జడ్పీ. టి.సి, అభ్యర్థులకు మూడు పార్టీల అభ్యర్థులకు, తెలుగుదేశం పార్టీకి (కూటమి) సి.పి.ఎం, పార్టీ, వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీకి,ఒకే విధంగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఓటర్ నాడీ అంతసులువుగా అర్థమయ్యే పరిస్థితి లేదు. ఎవరిని ఆదరిస్తారు? ఎవరిని తిరస్కరిస్తారు?. అనే అంశాల పై లోతైన విశ్లేషణ అవసరం. పోటీ చేసిన ప్రతీ, ఎం. పి.టి. సి, అభ్యర్థి, జడ్పీ. టి.సి, అభ్యర్థులు గెలిచి తీరుతామని చెప్పడం విశేషం.అంతో కొంత కూటమి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేస్తూ విజయం దిశగా వెళ్తుంది. వాళ్ళ విష్ణుప్రియ గెలుపు దాదాపు ఖాయమని, తెలుగుదేశం పార్టీ, వర్గాలు ,(కూటమి) స్పష్టం చేస్తున్నాయి.వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ, అభ్యర్థి బంధం విజయలక్ష్మి, సుదీర్ఘంగా రాజకీయ అనుభవం, సంస్థావతంగా, పటిష్టమైన పార్టీ, నిర్దిష్టమైన కార్యకర్తలు బలం మెండుగా ఉంది. ప్రచారంలో దూసుకుపోతున్నారు. నాయకుల కంటే కార్యకర్తలు గట్టిగా పనిచేయడం విశేషం. పరిస్థితి చూస్తే విజయం ఖాయంగా ఉందని వై.కా.పా, వర్గాలు బలంగా చెప్పుచున్నారు. టౌన్, రూరల్, అనే తేడా లేకుండా ప్రచారంలో ఆదరణలో దూసుకుపోతుంది. ఏది ఏమైనా ముక్కోణపు సమరంలో గెలుపు జెండా ఎగుర వేసేది ఎవరు? జడ్పీ. టి.సి, సింహాసనాన్ని ఎవరు కైవసం చేసుకుంటారు. ఎం. పి. పి,ఫీటం మళ్లీ సి.పి.ఎం,పార్టీ సాధించి చరిత్ర సృష్టిస్తుందా 15 ఏళ్ళ పాలనకు పులుస్టాఫ్ పడుతుందా? ఎవరు ఆఫీటంపై బెర్త్ కన్ఫామ్ చేసుకుంటారు. ఆశక్తిగా తలబడుతున్న ఈ ముక్కోణపు సమరంలో ప్రజలు ఎవరిని అక్కున చేర్చుకుంటారో నవంబర్7న తెలనుంది.

సిపిఎం జెడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపుగా విస్తృత ప్రచారం

మండలంలో సిపిఎం పోటీ చేస్తున్న ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం శ్రేణులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు అలర్ దీన్నే, బంటుపల్లి బేతపల్లి దేవనకొండ బండపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ...ఈ సందర్భంగా జిల్లా నాయకులు బి వీర శేఖర్, రంగా రెడ్డి లు మాట్లాడుతూ పాలకులు మండల అభివృద్ధిని చేయడంలో విపలమయ్యారని అధికారంలో ఎవరున్నా వాళ్ళ వారి ఆస్తులు పెంచుకోవడానికి ఇచ్చిన ప్రాధాన్యత ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఇవ్వలేదని స్వార్థపూరితమైన రాజకీయాలని కి వ్యతిరేకంగా ప్రజానికం ఓటు చేయాలని సేవా దృక్పథంతో చేసే రాజకీయాలకు మద్దతు పలకాలని సిపిఎం పార్టీకి ఓటేయడం ద్వారా ఈ మండలంలో ప్రజల పొందుతున్న వినిపించే అవకాశం కల్పించాలని ప్రజలు వేసే ప్రతి ఓటు ప్రజల సంక్షేమానికే సిపిఎం పార్టీ వినియోగిస్తుందని ప్రజల అవసరాలకు తగ్గట్టు సిపిఎం పార్టీ నడుచుకుంటుందని సిపిఎంకు ఓటు అభివృద్ధికి ఓటు అని సిపిఎం పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తద్వారా ఈ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేసే అవకాశాన్ని ఇ వ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శివశంకర్ అశోక్ పాండురంగడు,నాయుడు, నాగేంద్ర ,దస్తగిరి ,రాజు, రంగడు ,మహేంద్ర, శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

వైసీపీ పాలనలో పేదవారికి అందిన ఫలాలే మా విజయానికి నాంది

పోడూరు మండలం వైసిపి జెడ్పిటిసి అభ్యర్థి
సరెళ్ల సౌమ్య ఎన్నికల ప్రచారం.



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 1. ఆచంట నియోజకవర్గం వైసీపీ ఇన్ ఛార్జ్ మాజీమంత్రి. చెరుకువాడ శ్రీరంగనాద రాజు ఆశీస్సులతో పోడూరు మండల వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి గా పోటీలో నిలుచున్న సరేళ్ల సౌమ్య వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి మండలంలో భారీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు మండలంలో ఏ ఇంటికి వెళ్లిన ఆప్యాయతతో పలకరించి ఆశీర్వదిస్తుండటంతో అభ్యర్థి సౌమ్య విజయం పట్ల ధీమాగా ఉన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల పక్షాన ఉండి పేదవారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దే నన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలోనే ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందని, ఆ అభివృద్ధిని కొనసాగించేందుకే తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. మండలంలో సరేళ్ల సౌమ్య ప్రచారం దూసుకువెళ్తోందని, ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుండటంతో నెగ్గడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు, పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రచారంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయం వద్ద మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన మఠాధిపతి



బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి నవంబర్ 1 మండల కేంద్రంలోని కాలజ్ఞాన సృష్టికర్త మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు నిప్పు తెప్పించిన పోలేరమ్మ ఆలయానికి దర్శనానికై వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం స్వచ్ఛమైన త్రాగునీరు (జలప్రసాదం) అందించడానకి దాతల సహకారం కావాలి అని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించిన బళ్ళారి వాస్తవ్యులు స్వర్గీయ భీమనేని విశ్వనాథయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు భీమనేని విశ్వనాథం స్పందించి నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు చేయడం జరిగింది. పోలేరమ్మ గుడిలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ని శాస్త్రోక్తంగా మఠాధిపతి వీరధర్మజ వేంకటాద్రి స్వామి ప్రారంభించినట్లు మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మఠాధిపతి సోదరుడు దత్తాత్రేయ స్వామి మరియు మఠం యాజమాన్యం పాల్గొన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి చూసి ఓటేయండి.

ఓటర్లకు విజ్ఞప్తి చేసిన ఎంపీటీసీ అభ్యర్థి రేవతి.



ముత్తుకూరు, నవంబర్ 1(ప్రజాజ్యోతి) సంక్షేమంతో పాటు అభివృద్ధి చూసి సైకిల్ గుర్తుకు ఓటేయాలని కృష్ణపట్నం ఎంపిటిసి స్థానం బిట్-1 అభ్యర్థి గూడలి రేవతి అన్నారు. ఆదివారం సాయంత్రం శంభన్ వీధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు కరపత్రాలు అందజేసి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని తెలియజేసుకున్నారు. ఈ ప్రచారానికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎంపిటిసి అభ్యర్థి శంభన్ వీధి గ్రామస్తులతోపాటు మండల తెలుగు యువత అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, పార్టీ నాయకులు గోవిందయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు కారంచేటి శివరాం ప్రసాద్ శర్మ, కృష్ణపట్నం సొసైటీ డైరెక్టర్ గూడలి మధుసూదన్ రావు శర్మ, తొండమనాటి పుల్లయ్య, తొండమనాటి వెంకటాద్రి,పార్టీ అనుబంధ సంఘాలు, కార్యకర్తలతో పాటు మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి అభ్యర్థి ప్రచారంలో మాట్లాడారు. మొట్ట మొదటిసారి ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ఓటర్లకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేస్తామని ఓటర్లు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వాకాటి నాగయ్య, పెద్దపాలెం సురేష్, పెద్దపాలెం హరి, కరణం రాజేష్, గాడి మేని సుబ్రమణ్యం, వాకాటి చెంగయ్య, గూడలి ఉమాశంకర్, షణ్ముఖ, తదితరులు పాల్గొన్నారు

కప్పట్రాళ్ల గ్రామంలో ఐదవ రోజు జోరుగా సాగిన ఎన్నికల ప్రచారం



కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో దేవనకొండ మండల ఎంపీపీ అభ్యర్థి, కప్పట్రాళ్ల ఎంపీటీసీ అభ్యర్థి మాదాపురం దివాకర్ నాయుడు గారు ఐదవ రోజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనంలో మనం.. మనలో జనం అనే నినాదంతో గ్రామంలోని ప్రతి గడపను సందర్శిస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, చేతులు జోడించి నమస్కరిస్తూ ముందుకు సాగారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ, గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుకుంటూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు.గ్రామ ప్రజలు, అభిమానులు, పార్టీ కార్యకర్తల మధ్య ప్రచార కార్యక్రమం కొనసాగింది.

అనంతగిరిలో ఎంపీ.టీ.సీ అభ్యర్థి దిసరి గంగరాజు విస్తృత ప్రచారం.

అనంతగిరి మండలం. నవంబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రంలో ఆదివారం నాడు అనంతగిరి సెగ్మెంట్ సి.పి.ఎం పార్టీ ఎం.పీ.టీ.సీ అభ్యర్థి దిసరి గంగరాజు పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారం చేపట్టారు ఆశీర్వదించండి గెలిపించండి. మీ వెంట నేనుంటా. మీ సమస్యలు పరిష్కరిస్తా. మీకు అండగా ఉంటా అంటూ ప్రజలను కలిసి సిపిఎం పార్టీ గుర్తుకు ఓటు వేయాలని.గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ముత్తుకూరు వైకాపాలో జోష్.

భారీ ఎత్తున ర్యాలీ... కదం తొక్కిన వైకాపా కార్యకర్తలు.

ముత్తుకూరు ,నవంబర్ 1 (ప్రజా జ్యోతి) ముత్తుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు జోష్ తో మునిగితేలారు. ఆదివారం రాత్రి రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణిగోవర్ధన్ రెడ్డి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు పాల్గొన్నారు. ఎవరు ఊహించిన విధంగా జనం విచ్చేశారు. బాణాసంచా పేలుళ్లు, జై జగన్ జై జగన్ అంటూ కార్యకర్తలు ముందుకు సాగినారు. ముత్తుకూరు పంచాయతీ పరిధిలోని ఎంపిటిసి స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు జడ్పిటిసి అభ్యర్థి కాకాణి తో వున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. స్థానికులు అధిక సంఖ్యలో వచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. ఎక్కడ జనం అక్కడ నిలిచిపోయి కాకాణికి స్వాగతం పలికారు. స్థానిక అధికార పార్టీ నాయకులపై మాజీమంత్రి కాకాణి నిప్పులు చెరిగారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బెదిరిస్తే బెదిరిపోయే పార్టీ తమది కాదు అని ఆయన హెచ్చరించారు. వైయస్సార్





కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముత్తుకూరు నాయకుడు ఎక్కడ ఉంటాడో మీరే చూస్తారని ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైసీపీలో చేర్చుకునే ప్రసక్తే లేదని ఆయన ప్రసంగంలో గట్టిగా చెప్పారు. చెరువులో నుంచి నీళ్లు తోడేస్తూ పరిశ్రమలు అమ్ముతున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. మత్స్యకారులకు దక్కవలసిన ప్రయోజనాలను అధికార పార్టీ నాయకులు స్వాహా చేస్తున్నారని ఆయన మాజీమంత్రి ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలు ఒకటైన నెరవేర్చినా రా అంటూ ప్రశ్నించారు. ఆడబిడ్డ నిధి ఏమైందని ఆయన ఎన్నికల ప్రచారంలో నిలదీశారు. ముత్తుకూరు ఎంపిటిసి ఎన్నికల్లో ఓటర్లు ధైర్యంగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చేయి వేస్తే అంతు చూస్తామని హెచ్చరించారు. కార్యకర్తలతో పోలీస్ స్టేషన్ కు వచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఈదురు రాంప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ నవీద్ భాష, ఎంపిటిసి అభ్యర్థులు అశోక్ రెడ్డి, సుజాత, దివ్య కుమారి, పావని, జడ్పిటిసి అభ్యర్థి పరిమళ, తదితరులు పాల్గొన్నారు

ఎనుములదొడ్డిలో హోరెత్తిన పసుపు జెండా.

ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీటీసీ,అభ్యర్థులు -రూప,పరమేష్,పి.బాబు.

అమిలినేని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదం.







కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 1,2026 (ప్రజా జ్యోతి న్యూస్.) ఎనుములదొడ్డి గ్రామంలో నేడు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీటీసీ అభ్యర్థులు అయినటు వంటి ఎనుములదొడ్డి సిగ్మెంట్ -2 పి.బాబు, మరియు రుద్రంపల్లి సిగ్మెంట్ -1 కె.రూప,పరమేష్ ఇంటింటి ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో ఎంపీటీసీ అభ్యర్థులకు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికి,వారికి పూల మాలలతో సత్కరించి, వీధుల గుండా ప్రయాణించి ఇంటి ఇంటికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, టిడిపి పార్టీ వల్లే అభివృద్ధి జరుగుతుందని, కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి టీడీపీ వైపు కుందుర్పి మండలం మొగ్గు చూపాలని. ప్రజలను కోరుతూ,భారీ ప్రచారం నిర్వహించడం జరిగింది. అదే విధంగా శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వంలో, కుందుర్పి మండల టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి.జి.ప్రభావతి, జి.ధ నుంజయ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం శరవేగంగా దూసుకుపోతోంది.కుందుర్పి మండల జెడ్పీటీసీ అభ్యర్థి జి.ఎల్.ప్రభావతి మండలం మొత్తం అభివృద్ధికి,మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తున్న ప్రభావతి ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎనుములదొడ్డి ఎంపీటీసీ-2 అభ్యర్థి పి.బాబు, ఎంపీటీసీ-1 అభ్యర్థి రూపా, పరమేష్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ,ప్రతి ఓటరును కలుస్తూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పెన్షన్ల పెంపు, రోడ్లు, తాగునీటి సౌకర్యాల గురించి వివరించారు. రుద్రంపల్లి గ్రామంలో కూడా టీడీపీకి అనూహ్య స్పందన లభిస్తోంది. అక్కడి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా సైకిల్ గుర్తుపై గెలిపించి, కుందుర్పి మండలాన్ని టీడీపీ కంచుకోటగా నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు అభ్యర్థులకు హారతులు పట్టి,బొట్లు పెట్టి ఘన స్వాగతం పలికారు.గ్రామ పెద్దలు, యువత సైకిల్ గుర్తుకే మా ఓటు,అమిలినేని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకే వేసి,ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

కంబదూరులో పెను సంచలనం స్వతంత్ర అభ్యర్థి వేముల శారదా చౌదరి దూకుడు

పార్టీలకు వణుకు పుట్టిస్తున్న ఇండిపెండెంట్ - గుద్దేళ్ల బిడ్డ శారదమ్మ.

టెంకాయ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి స్వతంత్ర అభ్యర్థిని వేముల.శారద చౌదరి.

గ్రామ గ్రామాల్లో శారదమ్మ కే జై - ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు.

40 ఏళ్ల సేవా వారసత్వానికి వారసురాలు -కంబదూరు జెడ్పీటీసీ బరిలో శారదా.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ :- నవంబర్ 1, 2026, (ప్రజా జ్యోతి న్యూస్). కంబదూరు మండలం గుద్దేళ్ల గ్రామానికి చెందిన దివంగత వేముల గంగన్న చౌదరి కుమార్తె శారదా గంగన్న చౌదరి గత 40 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు, ప్రతిఫలం ఆశించకుండా,నిరంతర శ్రామికుడిలా ప్రజాసేవకే అంకితమయ్యారు.ఆయన నిబద్ధతే ఇవాళ కుటుంబానికి మండల వ్యాప్తంగా అపారమైన అభిమానాన్ని, సుదృఢమైన బంధువర్గాన్ని సంపాదించి పెట్టింది.కంబదూరు మండలంలో ఎక్కడ చూసినా,ఏ నాలుగు రోడ్ల కూడలిలో చర్చించినా ఇప్పుడు వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు వేముల శారదా చౌదరి.జడ్పీటీసీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన శారదా ఇరు ప్రధాన పార్టీల నాయకులకు గట్టి పోటీనిస్తూ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారారు.గుద్దేళ్ల గ్రామానికి చెందిన దివంగత వేముల గంగన్న చౌదరి గత 40 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు ఆశించకుండా నిరంతర శ్రామికుడిలా ప్రజాసేవకు,పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేశారు.ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిలబడిన ఆయన నిబద్ధతే ఇవాళ వారి కుటుంబానికి మండల వ్యాప్తంగా అపారమైన అభిమానాన్ని, సుదృఢమైన బంధువర్గాన్ని సంపాదించి పెట్టింది. ఏడాది క్రితం గంగన్న చౌదరి అనారోగ్యంతో కన్నుమూసినప్పటికీ,ఆయన ఆశయాలు మాత్రం మరుగున పడిపోలేదు.తండ్రి ఆశయాలను పునికిపుచ్చుకున్న ఆయన కుమార్తె వేముల శారదా చౌదరి నాటి నుంచి నేటి వరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో తన మార్కును చూపించారు శారదా చౌదరి.స్వగ్రామమైన గుద్దేళ్లలో శిథిలావస్థకు చేరిన పాఠశాల పునరుద్ధరణ పనులను సొంతంగా చేపట్టి,విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగులు నింపారు.ఊరి ప్రజలందరి చేత శబాష్ శారదా అని మెప్పు పొంది,ప్రజాప్రతినిధి కాకముందే తన సేవానిరతి ఏంటో నిరూపించుకున్నారు.ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేయాలన్న దృఢ సంకల్పంతోనే ఈసారి కంబదూరు జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా ఆమె పోటీలోకి దిగారు. ఈ క్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న విస్తృతమైన బంధువర్గం,గంగన్న చౌదరి అభిమానులు శారదా గారికి అండగా నిలవడంతో ప్రచారంలో ఊహించని జోష్ కనిపిస్తోంది. గ్రామ గ్రామానా ఆమెకు లభిస్తున్న ఆదరణ చూసి ప్రధాన రాజకీయ పార్టీల సమీకరణలు తలకిందులవుతు న్నాయి. సమర్థత,సేవా గుణం,తండ్రి ఆశయాల సాధన కలబోసిన వేముల శారదా చౌదరి రాకతో కంబదూరు జడ్పీటీసీ పోరు అత్యంత ఆసక్తికరంగా మారింది.




వేముల శారద

పార్టీకి వ్యతిరేకంగాపని చేస్తే క్రమ శిక్షణ చర్యలు ఉంటాయి!..

అధిష్టానం దృష్టికి ఇక్కడి విషయాలు వివరిస్తాం!..
వై.కా.పా,మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు!..

వరరామచంద్రాపురం,నవంబర్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)మాకు ఏపార్టీ తోనూ పొత్తులు లేవని వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, స్పష్టం చేశారు. ఆదివారం మీడియాకు ప్రెస్ నోట్, విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లేని పొత్తులు ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని కార్యకర్తలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీలో ఉందని తెలి పారు. ఇక్కడి విషయాలు అధిష్టానం దృష్టికి తీసు కు వెళ్లామని క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.వై.ఎస్. ఆర్,కాంగ్రెస్ పార్టీకి వ్యతి రేకంగా పనిచేసే వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. జీడిగుప్ప, ఎం.పి.టి. సి, పరిధిలో వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీకి ఎవరితోనూ, పొత్తులులేవని, వివరించారు. కార్యకర్తలు, ఓటర్లు గమనించాలని ఆయోమయానికి గురి కావద్దని, కోరారు.





వై.ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీ, నుండి కథల అనసూర్య పోటీలో ఉన్నారని , మీ అమూల్యమైన ఓట్లు,కథల అనసూర్య,కి వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిపై చర్యలు ఉంటాయని సూచించారు. కథల అనసూర్య,కే మీ పవిత్రమైన, అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.

వడ్డిలంకలో 25 దళిత, బిసి కుటుంబాలు టీడీపీలో చేరిక.

టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నిమ్మల.

పాలకొల్లు: ప్రజాజ్యోతి కొట్టి రామం. నవంబర్ 1. పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో వరుసుగా నాయకులు వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో టిడిపిలో చేరడంతో ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం యలమంచిలి మండలం వడ్డీలంక గ్రామానికి చెందిన 20 దళిత కుటుంబాలు , మరో 5 బీసీ కుటుంబాలకు చెందిన వైసిపి గ్రామ అధ్యక్షుడు దానం నాగార్జున, వాలంటీర్లు చిల్లే రాజేంద్రప్రసాద్, కారిపల్లి దుర్గా శ్రీనివాస్, చింత భూలక్ష్మి రాజశేఖర్, తరపట్ల ప్రసాద్ తదితరులు వైసీపీకి మూకమ్మడిగా రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారిని అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఆయన ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్న తీరు తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన దళిత వర్గీయులు తెలిపారు. ఈ కారణంగానే వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, దళితుల పక్షపాతిగా తాను నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో



ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.160 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గంలోని వివిధ దళితవాడల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఎస్సీ సబ్ ప్లాను కు రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు అన్నారు. పాలకొల్లులో రూ.3.50 కోట్లతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరంగా నిర్మించిన ఘనత గత టీడీపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. అయితే వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ కళ్యాణ మండపానికి కనీస నిర్వహణ పనుల కోసం కూడా ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని విమర్శించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళ్యాణ మండపాన్ని ఉచితంగా వినియోగించుకునేలా అన్ని మౌలిక సౌకర్యాలతో మరింత సుందరంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్న వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఎస్సీలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చేపట్టిన తొలి కార్యక్రమాల్లో భాగంగా ఆర్యపేట దళిత గ్రామంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహాలకు స్లాబ్ నిర్మాణ పనుల్లో స్వయంగా శ్రమదానం చేసినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎండకు, వానకు తడుస్తూ ఉన్న అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహాలకు రక్షణగా స్లాబ్ నిర్మాణాలు చేపడుతున్నామని, ఈ పనులను దశలవారీగా పూర్తిచేస్తున్నామని వివరించారు.దళితుల గౌరవం, ఆత్మగౌరవం కాపాడటంతో పాటు వారి నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆ గ్రామానికి చెందిన టిడిపి యలమంచిలి మండల నాయకుడు కడలి గోపాలరావు, అడ్డాల శ్రీనివాస్, జక్కంపూడి వెంకటరావు, శీలం రామకృష్ణ, రేఖపల్లి వెంకట రామారావు, గంట వెంకటేశ్వరరావు, తరపట్ల రవి తదితరులు ఆధ్వర్యం వహించారు.

ప్రజాస్వామ్య పండుగలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న గుజ్జుల గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు!

ప్రజాజ్యోతి నందికొట్కూరు ఓటు మన హక్కు మాత్రమే కాదు.. సమాజ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత కూడా! ప్రజాస్వామ్యానికి ఓటే పునాది -- ప్రతి ఓటు పట్టణ భవిష్యత్తుకు ఒక బాధ్యతాయుతమైన అడుగు! నందికొట్కూరు పురపాలక సంఘం సాధారణ ఎన్నికలు--2026 సందర్భంగా 3వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని కోటా ప్రాంతంలో ఉన్న మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నంబర్ 3/2లో కుటుంబ సభ్యులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాల ద్వారా చైర్‌పర్సన్ పదవికి ప్రత్యక్ష ఎన్నికతో పాటు తమ వార్డు కౌన్సిలర్‌ను ఎన్నుకునే అవకాశాన్ని ఓటర్లు వినియోగించుకున్నారు. ఒకే పోలింగ్ కేంద్రంలో రెండు కీలక పదవులకు తమ ఓటు వేయడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా



నిలిచింది. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఓటు వేయడం ద్వారా మన పట్టణ భవిష్యత్తు, అభివృద్ధి దిశను నిర్ణయించడంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని అన్నారు. ఓటు వేయడం మన బాధ్యత.. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం మన కర్తవ్యం. ప్రజలు చైతన్యంతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 26 ఆవుల పట్టివేత

--లక్కవరం జంక్షన్‌లో పోలీసుల తనిఖీలు లారీలో 26 ఆవులు స్వాధీనం.





మోతిగూడెం ప్రజా జ్యోతి నవంబర్ 01 ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు అక్ర మంగా లారీలో తరలి స్తున్న 26 ఆవులను పోలీసులు పట్టుకు న్నారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకో గా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. చింతూరు మండలం లక్కవరం జంక్షన్ వద్ద ఆదివారం ఉదయం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, 06-3777 నంబరు గల లారీలో తరలిస్తున్న 26 ఆవులను మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నాసిర్ హుస్సేన్ తన సిబ్బందితో కలిసి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.పోలీసులను గమనించిన లారీలోని ఇద్దరు వ్యక్తులు పారిపోయేందు కు ప్రయత్నించగా, పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో ఒడిశా రాష్ట్రంలో ఆవులను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు వెల్లడైంది. ఈ అక్రమ రవాణాలో మరో ఇద్దరు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించగా, వారు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు లారీతో పాటు 26 ఆవులను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఆవులను సురక్షితంగా గోశాలకు తరలించి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

తూల గిరి క్షేత్రంలో వైభవంగా శ్రీ సీతారాముల తిరుమంజనం, కళ్యాణోత్సవం

--నరేంద్ర గిరి కొండపై భక్తిశ్రద్ధలతో విశేష పూజలు



కాకినాడ జిల్లా నవంబర్ 1 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనాలతో, స్థానిక ప్రత్తిపాడు పరిధిలోని ప్రసిద్ధ నరేంద్ర గిరి కొండపై వెలసిన పవిత్ర తూల గిరి క్షేత్రంలో శ్రీ సీతారామ చంద్ర స్వామివారి దేవాలయంలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమంలో భాగంగా ఉదయం 08:00 గంటలకు స్వామివారి మూల విరాట్లకు, అలాగే ఉత్సవమూర్తులకు అర్చకులు శాస్త్రోక్తంగా తిరుమంజన మహోత్సవాన్ని జరిపించారు. అనంతరం సాయంత్రం 05:00 గంటలకు లోక కల్యాణార్థం శ్రీ సీతారామ చంద్ర స్వామివారి కళ్యాణోత్సవం కనులపండువగా సాగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శ్రీ రఘునాథ బట్టర్ స్వామి వారి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. పూజల అనంతరం భక్తులందరూ స్వామివారి మంగళా శాసనాలు స్వీకరించి, తీర్థప్రసాదాలు అందుకుని కృతార్థులయ్యారు.

పోలింగ్ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ఏజెంట్ల ముందస్తు అరెస్టులు



చింతకొమ్మదిన్నె, నవంబరు 1: పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చింతకొమ్మదిన్నె పోలీసులు ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు కార్యకర్తలు, ఏజెంట్లను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ప్రసాదరెడ్డి (మామిళ్లపల్లె), శివనాగయ్య (బలిజపల్లె), ఆరవ జయరాజు (అంగడివీధి), నుకనబోయిన, శరత్ (మేరీనగర్), శ్రీరామ్ (అంగడివీధి), డీటీఎస్ మల్లి (అంగడివీధి) ఉన్నారు.పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు, ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా పోలీసులు ఈ ముందస్తు చర్యలు చేపట్టారు.

చింతకొమ్మదిన్నె మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



చింతకొమ్మదిన్నె, నవంబరు 1: చింతకొమ్మదిన్నె మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పోలీసులకు సహకరించారు.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టి బందోబస్తు నిర్వహించారు. పోలీసుల భద్రత మధ్య ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పూర్తి. మూడో తేదీన ఫలితాలు


చీరాల, రేపల్లెలో ఓటింగ్ శాతం వెల్లడించిన కలెక్టర్



బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) చీరాల, రేపల్లె మున్సిపాలిటీల్లో ఎన్నికల పోలింగ్ ముగియడంతో అభ్యర్థుల, రాజకీయ పార్టీల దృష్టి ఓట్ల లెక్కింపుపై పడింది. ఆదివారం జరిగిన పోలింగ్‌లో చీరాల మున్సిపాలిటీలో 72.69 శాతం, రేపల్లె మున్సిపాలిటీలో 69.65 శాతం ఓట్లు నమోదయ్యాయి. ఈ వివరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వెల్లడించారు.చీరాల పట్టణంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రామ్‌నగర్‌లోని ఒకటో వార్డు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఓటర్లకు కల్పించిన సదుపాయాలు, పోలింగ్ నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.చీరాల మున్సిపాలిటీలో 69,557 మంది ఓటర్లకు గాను 50,558 మంది ఓటు వేశారు. వీరిలో 24,247 మంది పురుషులు, 26,311 మంది మహిళలు ఉన్నారు. రేపల్లెలో మొత్తం 37,008 మంది ఓటర్లకు గాను 25,776 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ 44 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించారు.ఎన్నికల సమయంలో కొన్ని ప్రాంతాల్లో గుమిగూడటం, ఓటర్లను ప్రలోభపెడుతున్నారంటూ ఫిర్యాదులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారని కలెక్టర్ తెలిపారు. సంబంధిత రూట్, జోనల్ అధికారుల ద్వారా సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పోలింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసు యంత్రాంగం బందోబస్తు నిర్వహించిందన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించిన ప్రజలు, అధికారులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో చీరాల ఓట్లను, రేపల్లె ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో రేపల్లె ఓట్లను లెక్కించనున్నారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసిన ప్రాంగణాల్లో కౌంటింగ్ ఏర్పాట్లు చేశారు.ఈ సమావేశంలో చీరాల ఆర్డీవో నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ కె. డానియేలు జోసఫ్, తహశీల్దార్ గోపికృష్ణ పాల్గొన్నారు.

కంబదూరులో కూటమి ఇంటింటి ప్రచారం జోరు..

సైకిల్, గ్లాస్ గుర్తులపై ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి



కంబదూరు నవంబర్: 1(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కంబదూరు మండల కేంద్రంలో కూటమి పార్టీ జడ్పీటీసీ, అభ్యర్థ -2వ -3వ ఎంపీటీసీ సెగ్మెంట్లలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి హారిక చంద్రమౌళి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం కంబదూరు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, మండల అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి హారిక చంద్రమౌళికి గ్లాసు గుర్తుపై ఓటు వేసి, ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనారిటీ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండల మైనార్టీ జనరల్ సెక్రెటరీ, సికిందర్, రాము, నారాయణస్వామి, హరి తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బేతంచర్లలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

28 వార్డుల్లో 78.54 శాతం పోలింగ్ నమోదు

స్వల్ప ఘర్షణలు మినహా సజావుగా పోలింగ్.. పటిష్ట పోలీస్ బందోబస్తు



బేతంచర్ల:నవంబర్1, (ప్రజా జ్యోతి) బేతంచర్ల పట్టణంలో 28 వార్డులకు నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సందడి నెలకొంది. బేతంచర్ల పట్టణంలో మొత్తం 31,285 మంది ఓటర్లు ఉండగా, వారిలో 24,570 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 78.54 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.హరి ప్రసాద్ వెల్లడించారు. 28 వార్డుల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్య ప్రక్రియలో తమ భాగస్వామ్యాన్ని చాటుకున్నారు. ఎన్నికల సందర్భంగా పట్టణంలోని అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నప్పటికీ, పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికల భద్రతా ఏర్పాట్లను సీఐ డీ.వెంకటేశ్వరరావు, సీఐ మంజునాథ్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ రమేష్ బాబు, ఎస్ఐ అశోక్, ఎస్ఐ కల్పన తదితర పోలీసు అధికారులు పర్యవేక్షించారు. పోలీసు సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అధికారుల సమన్వయం, పోలీసు సిబ్బంది అప్రమత్తతతో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది.మొత్తంగా 28 వార్డుల్లో 78.54 శాతం పోలింగ్ నమోదు కావడంతో బేతంచర్ల మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం స్పష్టమైంది.

ఎన్నికల విధులు, ఇతర ప్రభుత్వ విధులు నిర్వహించేవారు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోండి

--ఎన్నికల అధికారులు వివివి సత్యనారాయణ, ఎంవిఆర్ కుమార్ బాబు.



కాకినాడ జిల్లా నవంబర్ 01(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ఇతర ప్రభుత్వ విధులు, ఎన్నికల విధులు నిర్వహించేవారు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివివి సత్యనారాయణ, సహాయ ఎన్నికల అధికారి ఎంవీఆర్ కుమార్ బాబు కోరారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎంపీటీసీ,జెడ్పిటిసి సాధారణ ఎన్నికలు సంబంధించి ప్రత్తిపాడు మండల పరిదిలో ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు,సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా 02.11.2026వ తేదీ ఉదయం 09.00 గంటల నుండి ప్రత్తిపాడు జడ్పీహెచ్ స్కూల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.మండల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు మరియు సిబ్బంది సదరు సౌకర్యాన్ని వినియోగించుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు.

నందికొట్కూరు 5వ వార్డులో ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మొల్ల సబేరున్నిసా



ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపాలిటీలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 5వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మొల్ల సబేరున్నిసా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా నందికొట్కూరు మున్సిపాలిటీలోని 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లాయర్ జాకిర్ హుస్సేన్ కూడా ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొంటున్నారు. పట్టణ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.ఎన్నికల సందర్భంగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఓటరు భాగస్వామి కావడం ఎంతో ముఖ్యమని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

బుగ్గన మైండ్ గేమ్ ఓటమి భయంతోనే ఎమ్మెల్యే కోట్ల,



డోన్ ప్రజా జ్యోతి నవంబర్ 1 నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ క్యాంప్ ఆఫీసు నందు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదివారం జరిగిన డోన్ మున్సిపాలిటీ ఎలక్షన్స్, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురించి మాట్లాడుతూ పోలింగ్ 25 శాతం దాటిన తర్వాత బహిష్కరణ ప్రకటన చేయడం ఎంతవరకు కరెక్టు, 50 కోట్ల అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు రాజకీయ కుట్రలు.వైసీపీ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు! డోన్ మున్సిపాలిటీ, బేతంచెర్ల నగర పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల బహిష్కరణ పేరుతో కొత్త రాజకీయ నాటకానికి తెరలేపారని ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో విమర్శించారు.ఎన్నికలను తాము అడ్డుకున్నామంటూ బుగ్గన చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.ఎన్నికల్లో పోటీ చేయడం ఇష్టం లేకపోతే నామినేషన్లు ఎందుకు వేశారు, నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరుగుతుండగా, ఓటింగ్ శాతం 25 దాటిన తర్వాత బహిష్కరణ ప్రకటన చేయడం వెనుక ఆంతర్యమేంటి? వైసీపీ అభ్యర్థులకు ఓటమి తప్పదని ఈ నాటకానికి తెరలేపారా అని తెలిపారు.వైసీపీ నాయకులు ప్రజలను, ఎన్నికల సంఘాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డోన్, బేతంచెర్ల ప్రాంతాల్లో సుమారు రూ.50 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడమే బుగ్గన రాజకీయ వ్యూహమని ఆరోపించారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకోవాలనే రాజకీయ కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వైసీపీ గుండాలతో ర్యాలీలు నిర్వహిస్తూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ, పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేసేలా నినాదాలు చేసిన వారు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.ఆర్థిక మంత్రిగా పనిచేసిన బుగ్గనకు ఎన్నికల నియమావళిపై కనీస అవగాహన లేదా, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే ముందు వాటిని ఆచరించడం నేర్చుకోవాలని హితవు పలికారు. డోన్ నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని, వైసీపీ నాయకులు చేస్తున్న రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మొద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు,

సంత గేట్ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ ఫాతిమాబీ



ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సంత గేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి షేక్ ఫాతిమాబీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థులను స్వేచ్ఛగా ఎన్నుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

గౌరింపేటలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ ఇంటింటా ప్రచారం

--హారతులు పట్టి ఘన స్వాగతం పలికిన మహిళలు..

--ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న గ్రామ ప్రజలు



కాకినాడ జిల్లా నవంబర్ 01(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) శంఖవరం మండలం గౌరింపేట గ్రామంలో జడ్పీటీసీ, ఎంపీపీ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ కూటమి టీడీపీ అభ్యర్థి కంచిబోయిన శ్రీను, ఎంపీపీ కూటమి జనసేన అభ్యర్థి మేడిశెట్టి బాబీలకు మద్దతుగా గ్రామంలో ఇంటింటా పర్యటిస్తూ ఓటర్లను కలిసి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు .ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్‌కు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు సైతం ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి అభ్యర్థుల తరఫున మద్దతు కోరుతూ సాగిన ప్రచారంతో గౌరింపేటలో ఎన్నికల సందడి నెలకొంది. కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడాలని నాయకులు ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశాం.. ఆ ధైర్యంతోనే ప్రజలను ఓట్లు అడుగుతున్నాం

- రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి



హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: నవంబర్ 1: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: వైఎస్ఆర్సిపి నాయకురాలు రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశామని అదే ధైర్యంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి తెలియజేశారు రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న జెడ్పీటీసీ ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని మీడియా ముఖంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

హజీనగర్ ఉర్దూ పాఠశాలలో ఓటు వేసిన డా. సుధీర్ దారా



ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని హజీనగర్ ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో నందికొట్కూరు సమన్వయకర్త డా. సుధీర్ దారా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో ఉస్మాన్ బేగ్, రాజు, పాలుగోన్నారు.

మౌలిక వసతులు కరువు



రెబ్బెన : నిజాం నవా బు కాలం నాటి చారిత్రాత్మక వైభవానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్ త్వరలోనే శతాబ్ది ఉత్సవాలకు చేరువ అవుతోంది. సుమారు 98 ఏళ్ల సుదీర్ఘ చిత్ర కలిగిన ఈ స్టేషన్ నేటికి కుమరం భీం ఆసిపాబాద్ జిల్లాతో పాటు రెబ్బెన పరిసర ప్రాంతా ప్రజలకు అత్యంత కీలకమైన రవాణా కేంద్రంగా సేవలు అందిస్తోంది. కాలక్రమేనా ట్రాక్ విద్యుదీకరణ, ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చినప్పటికీ నిత్యం రాక పోకలు సాగించేందుకు వేలాది మంది ప్రయాణికుల కనీస అవసరాలకు తగ్గట్టుగా మౌలిక వసతులు కల్పించడ ంలో రైల్వే యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తోం దన్న విమర్శలున్నాయి. 1928లో ఆసిపాబాద్ రోడ్ రైల్వే స్టేషన్‌కు రైల్వే చరిత్రలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 1928 సంవత్సరం 15న కాజీపేటా-బల్లార్షా మధ్య ప్రధాన రైల్వేలైన్ ప్రారంభమైన సమయంలోనే ఆసిఫాబాద్ రోడ్ విభాగంలో కూడా ప్రజలకు అందు బాటులోకి వచ్చింది. అప్పటి నుంచి ఉత్తర, దక్షిణ భారత దేవాలను కలిపే కీలక మార్గంలో ఈ స్టేషన్ మైలు రాయిగా నిలిచింది. సుమారు శతాబ్ద కాలంగా ఈ ప్రాంత ప్రయాణికులు, సింగరేణి బొగ్గు గని కార్మికులకు నమ్మకమైన ప్రయాణ వేదికగా సేవలను అందిస్తోంది.

- స్టేషన్ పరిధిలో..

ఈ స్టేషన్‌లో రెండు ప్లాట్‌ఫారాలు ఉండగా, ప్లాట్‌ఫారం-1పై మాత్రమే మరుగుదొడ్ల సదుపాయం ఉంది. అత్యధికంగా రైళ్ల రాక పోకలు ప్లాట్‌ఫారం-2పై కనీస మూత్ర శాలలు, మరుగుదొడ్లు లేక పోవడంతో రైళ్ల కోసం వేచి ఉండే మహిళలు, చిన్నారులు, వయోవృద్ధులు ప్లాట్‌ఫాం మారి వెళ్లడం వృద్ధులకు కష్టతరంగా మారుతోంది. తక్షణమే రెండో నంబరు ప్లాట్‌ఫారంపై అత్యాధునిక శౌచాలయాలు నిర్మించా లని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్లాట్‌ఫా రం-2పై ప్రస్తుతం ఉన్న షెడ్డు ప్రయాణీకుల రద్దీకి ఏ మాత్రం సరి పోవడం లేదు. షెడ్ల మధ్య భారీగా ఖాళీ ప్రదేశాలు ఉండడంతో ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ ప్రయాణికులు వేచి చూడాల్సి వస్తోంది. ఖాళీ స్థలాల్లో మరో రెండు లేదా మూడు షెడ్లు నిర్మించాలని కోరుతున్నారు. వీటికి తోడు జిల్లా కేంద్రం ఆసిఫాబాద్‌తో పాటు రెబ్బెన, వాంకిడి, కెరమెరి, భీమిని మండలాల ప్రజలు, విద్య, ఉద్యోగం, వ్యాపార, మెరుగైన వైద్య అవసరాల నిమిత్తం హైదరాబాద్ స హా ఇతర నగరాలకు వెళ్లేందుకు ముఖ్యమైన సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఇక్కడ స్టాపేజీ కల్పించాలని ప్రయాణికులు రైల్వే బోర్డుకు విజ్ఞప్తి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్‌ను ఆధునీ కరణ పనులు ప్రారంభించగా, ఈ రైల్వే స్టేషన్‌లో కూడా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

ప్రమాదకరంగా మూల మలుపులు



వాంకిడి : మండల కేంద్రం నుంచి ధాబా వెళ్లె రహదారిపై ఎస్సీ వసతిగృహం ఎదురుగా ఉన్న మూల మలుపుతో పాటు ఖమన గ్రామ సమీపంలో గల మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాంకిడి మండల కేంద్రం నుంచి సవ్వాతి, ధాబా, నవేధరి, చిచ్‌పల్లి, బండకాసా, డొడ్డిగుడ, తదితర గ్రామాలకు ప్రతి రోజు ప్రజలు తదితర పనుల నిమిత్తం రాకపోకలు చేస్తుంటారు. నిత్యం ద్విచక్రవాహనాలు, ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో పాటు ఎస్సీ, బిసి వసతి గృహంలో చదువుకుం టున్న విద్యార్థులతో పాటు ఈ రహదారిపై ఉన్న గ్రీన్‌వుడ్ పాఠశాలకు విద్యార్థులు నిత్యం రాకపోకలు చేస్తుంటారు. అదే విదంగా వాంకిడి నుండి ఖమన, కనర్‌గాం మీదుగా కాగజ్‌నగర్‌కు ప్రతి రోజు పదుల సంఖ్యలో వాహనాలు కారకపోకలు చేస్తుంటారు. ఎస్సీ వసతి గృహం ఎదురుగా ఉన్న మూల మలుపు వద్ద, ఖమన, కోమటిగూడ మూల మలుపువద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక గతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటణలు ఉన్నాయి.

చెట్ల కొమ్మలు వాలి ఉండడంతో

మూల మలుపుల వద్ద చెట్ల కొమ్మలు వాలి ఉండడంతో ఎదురుగా వచ్చే వాహ నాలు, చోదకులకు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ వ సతి గృహం ఎదురుగా ఉన్న మూల మలుపు పాఠశాలకు విద్యార్థులను తీసుకెళ్లె సమయంలో ఎప్పుడు ఎం జరుగుందో అని విద్యార్థుల తల్లి తండ్రులు భయందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా ఖమన, కోమటిగూడ గ్రామ సమీపంలో ఉన్న మూల మలుపులు ప్రమాదాలకు నీలయంగా తయారైనాయి. వాంకిడి మండలంలోని వివిద గ్రామాల నుంచి ప్రజలు ఈ రోడ్డు ద్వారానే కాగజ్‌నగర్‌కు ప్రతి రోజు రాకపోకలు చేస్తుంటారు. మూల మలుపుల వద్ద ఏలాంటి ప్రమాద సూచిక బోర్డోలు ఏర్పాటు చేయకపోవడంతో అనేక మంది రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత ఏడాది ఖమన నుండి కాగజ్‌నగర్ వరకు బిటీ రోడ్డును నిర్మించిన సదరు కాంట్రాక్లర్ మూలమలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. సంబందిత అధికారులు మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల ఆలోచనలకు పదును



వాంకిడి : పోటీ ప్రపం చంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కా రాలు చూసే ఆవిష్కర్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. చిన్న వయసు లోనే సృజనాత్మక ఆలోచనలకు పదను పెట్టి నమూనాల రూపంలో అవిష్కరించేలా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసీ), విద్యాశాఖ సంయుక్తంగా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌ను నిర్వహిస్తున్నాయి. పాఠశాల స్థాయి నుంచే నూతన అవిష్కరణలపై ఆసక్తి పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కాగా తెలంగాణ ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ ఛాలెంజ్ (టీఎస్ఐసీ, 1.0)లో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన వచ్చు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యను గుర్తించి దానికి వినూత్న పరిస్కారాన్ని సూచించే నమూనాను రూపొందించాలి. సమస్య ను గుర్తించడం నుంచి పరిష్కారాన్ని ఆచరణలో చూపించడం వరకు విద్యార్థుల ఆలోచనా సామర్థ్యానికి ఈ కార్యక్రమం పరీక్షగా నిలువనుంది.

బృందాలుగానూ..

విద్యార్థులు వ్యక్తిగతంగా.. లేదంటే ముగ్గురు సభ్యుల బృందంగా ప్రాజెక్టులను రూపొందిం చుకోవచ్చు. తెలంగాణ.డీవోడీఈఎంఐటీఆర్ఏ.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో నవంబరు 6 వరకు వివరాలు నమోదు చేసుకునే అవ కాశం ఉంది. విద్యార్థి గుర్తింపు సంఖ్య పెన్ ఆధా రంగా లాగిన్ అయి సమస్య, దానికి సూచించే పరిష్కారం వివరాలను సమర్పించాలి. ప్రాజెక్టు నమూనా చిత్రం, చిన్న వీడియోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కాగా రాష్ట్ర కమిటీ ప్రతిపాదనలను పరిశీలించి ప్రతి జిల్లా నుంచి 30 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేస్తుంది. వాటిని జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించాల్సి ఉంటుం ది. ఇందులో అత్యు త్తమంగా నిలిచిన మూడు నమూ నాలకు అవార్డులు అందిస్తారు. ప్రథమ, ద్వితీయ స్థానా ల్లో నిలిచిన ప్రాజెక్టుల విద్యార్థులకు నిపుణులను మర్గాద ర్శకులు (మెంటార్లు) నియమిస్తారు. వారి సహకారం తో ప్రాజెక్టులను మరింత అభివృద్ధి చేసి హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పిస్తారు. అక్కడ ఉత్తమంగా నిలిచే ఆవిష్కరణలకు అవార్డులు అందిస్తారు.

కుమరం భీం ఆశయాల సాధనకు పాటుపడాలి



సిర్పూరు(టి) : కుమరం భీం ఆశయాల సాధనకు పాటుపడాలని పలువురు నాయకులు అన్నారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాడిన వీరుడు కుమరం భీం వర్ధంతి వేడుకలు ఆదివారం సిర్పూరు(టి) ఎస్టీ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మా ట్లాడుతూ భీం ఆశయాల సాధన ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఆదివాసీల హక్కుల పరి రక్షణ కోసం భీం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిదం మాణిక్, గంట గోపాల్, సర్పం అర్జున్, గెడెం నగేష్, యుగేందర్, టేకం భిక్షపతి, భీంరావు, ఎం వెంకటేష్, జంగు, మహేష్, ఓదెలు, సిడం భీం రావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ములేగుతున్న పెద్దరేవల్లి రోడ్డు



బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రం నుంచి పెద్దరేవల్లి మీదుగా గంగాపూర్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయి. కంకర వేసి వదిలేయడం, దీనికి తోడు అటుగా ఉన్న పరిశ్రమలు, క్రషర్ పరిశ్రమల టిప్పర్లు రాకపోకలు సాగించడంతో దుమ్ముదూళితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు అనేకం. అంతేకాకుండా దుమ్ముదూళితో శ్వాసకోశ వ్యాధుల భారిన పడుతున్నామని పెద్దరేవల్లి, చిన్నరేవల్లి, మొదంపల్లి, అప్పాజిపల్లి, నేలబండతండా, హేమాజీపూర్, బోడజానంపేట, గౌతాపూర్ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, పాలకులు స్పందించి రోడ్లపై నీటి పిచికారి చేయించాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సాధ్యమైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.


ప్రజాస్వామ్య పండుగలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న గుజ్జుల గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు!





ప్రజాజ్యోతి నందికొట్కూరు ఓటు మన హక్కు మాత్రమే కాదు.. సమాజ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత కూడా! ప్రజాస్వామ్యానికి ఓటే పునాది -- ప్రతి ఓటు పట్టణ భవిష్యత్తుకు ఒక బాధ్యతాయుతమైన అడుగు! నందికొట్కూరు పురపాలక సంఘం సాధారణ ఎన్నికలు--2026 సందర్భంగా 3వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని కోటా ప్రాంతంలో ఉన్న మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నంబర్ 3/2లో కుటుంబ సభ్యులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాల ద్వారా చైర్‌పర్సన్ పదవికి ప్రత్యక్ష ఎన్నికతో పాటు తమ వార్డు కౌన్సిలర్‌ను ఎన్నుకునే అవకాశాన్ని ఓటర్లు వినియోగించుకున్నారు. ఒకే పోలింగ్ కేంద్రంలో రెండు కీలక పదవులకు తమ ఓటు వేయడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఓటు వేయడం ద్వారా మన పట్టణ భవిష్యత్తు, అభివృద్ధి దిశను నిర్ణయించడంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని అన్నారు. ఓటు వేయడం మన బాధ్యత.. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం మన కర్తవ్యం. ప్రజలు చైతన్యం తో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.

పోలీస్ సైరన్‌కు భయపడి పరుగులు తీసి..



మొయినాబాద్: స్నేహితుడి బర్త్‌డే సందర్భంగా చేసుకున్న పార్టీ ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌కు చెందిన మోక్ష సాయిచరణ్ (19), నగరంలోని బల్కంపేటకు చెందిన యశ్వంత్ (20) మొయినాబాద్‌లోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం వీరితోపాటు చదివే స్నేహితుడి పుట్టినరోజు ఉండడంతో పది మంది కలిసి మొయినాబాద్‌లో బర్త్‌డే పార్టీ చేశారు. అనంతరం మద్యం పార్టీ చేసుకోవడానికి బాటిళ్లు తీసుకుని పెద్దమంగళారం రోడ్డులోని పద్మావతి ఫంక్షన్‌హాల్ వెనుకవైపునకు వెళ్లారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం సైరన్ వేసుకుంటూ వెళ్లడంతో విద్యార్థులు భయపడి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి పరుగులు తీశారు. అక్కడ రైతు అడవి పందుల నుంచి కాపాడుకోవాలని వరిచేను చుట్టూ ఓ వైరుతో కంచె వేసి దానికి కరెంట్ షాక్ పెట్టాడు. ప్రమాదవశాత్తు ఆ తీగలకు తగిలి విద్యుదాఘాతంతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు విద్యార్థుల మృతితో కళాశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ప్రమాద స్థలాన్ని శనివారం ఉదయం చిలుకూరు సెక్షన్ విద్యుత్ ఏఈ శివరామకృష్ణ పరిశీలించారు.

నీటి కోసం స్ఫూర్తిగా నిలిచిన..

ఆదర్శ నగర్ కాలనీ వాసులు

జహీరాబాద్ : ఎల్-నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తనున్న తీవ్ర నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీవాసులు ఆదర్శంగా నిలిచారు. నీటి వృథా నివారణే లక్ష్యంగా ఆదివారం కాలనీలో స్వచ్ఛందంగా ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే కాలనీవాసులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్-నినో వల్ల వచ్చే ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని వివరించారు. నీటిని పొదుపుగా వాడటం, పైపుల లీకేజీలను అరికట్టడం, ఇంకుడు గుంతలు తవ్వడం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మమ్మద్ యూనివర్స్ , వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆదర్శనగర్ వాసులు చేపట్టిన ఈ కార్యక్రమం పట్టణంలోని అన్ని కాలనీలకు ఆదర్శమని, మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంట్లో నీటి పొదుపు పాటిస్తామని ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన వెంకట్ రెడ్డి, సూర్ రెడ్డి, సుభాష్ రావు, యోగా గురువు నారాయణరెడ్డి, దత్తాత్రేయ రెడ్డి, శంకరప్ప పాటిల్, పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు అరుణ్ కుమార్, జహంగీర్, నర్సింలు, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, రాములు, హన్మ గౌడ్, గోపాల్, మల్లికార్జున్, ప్రభాకర్, నవీన, శివరాజ్, శంకర్, లింగన్నతో పాటు మహిళా ప్రతినిధులు, యోగా సమితి సభ్యులు, వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ 'డ్రాగన్'కు ఇద్దరు సంగీత దర్శకులా .. అసలు కథేంటి?

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'డ్రాగన్'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన నాలుగు నిమిషాల నిడివి ఉన్న గ్లింప్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా ఎన్టీఆర్ పాత్ర తీరు, ఆయన చెప్పిన పవర్‌ఫుల్ డైలాగులు అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో చర్చకు దారితీసింది.



'డ్రాగన్' చిత్రానికి ఇప్పటికే సంగీత దర్శకుడు రవి బసూర్ పనిచేస్తున్నారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా మరో సంగీత దర్శకుడు శశ్వత్ సచ్‌దేవ్ పేరు తెరపైకి రావడంతో కొత్త చర్చ మొదలైంది. రవి బసూర్ స్థానంలో శశ్వత్ సచ్‌దేవ్‌ను తీసుకుంటున్నారా? లేక ఈ భారీ ప్రాజెక్ట్‌కు ఇద్దరు సంగీత దర్శకులు కలిసి పనిచేయబోతున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఇద్దరూ ఈ సినిమాకు సంగీతం అందిస్తే ప్రేక్షకులకు సరికొత్త సంగీత అనుభూతి లభించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

రవి బసూర్ మాస్ నేపథ్య సంగీతం, శశ్వత్ సచ్‌దేవ్ విభిన్నమైన సంగీత శైలి కలిస్తే తెరపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు నేపథ్య సంగీతానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ముఖ్యంగా భారీ యాక్షన్ సన్నివేశాలను మరింత ప్రభావవంతంగా చూపించడంలో సంగీతం కీలక పాత్ర పోషిస్తుంది. 'డ్రాగన్' కథలోనూ భావోద్వేగాలు, యాక్షన్ ప్రధానంగా ఉండనున్నాయనే ప్రచారం నేపథ్యంలో సంగీతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని టాక్. 1967 నాటి ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితుల నుంచి గోల్డెన్ ట్రయాంగిల్ వరకు సాగే కథాంశంతో ఈ సినిమా రూపొందుతోందని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యానికి తగ్గట్టుగా సంగీతం, నేపథ్య స్వరాలు ఉండటం చాలా ముఖ్యమని సినీ అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వార్ 2'తో ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేకపోయిన ఎన్టీఆర్.. 'డ్రాగన్'తో మరోసారి పాన్ ఇండియా స్థాయిలో తన సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. అయితే రవి బసూర్, శశ్వత్ సచ్‌దేవ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారా? లేక సంగీత దర్శకుడి విషయంలో మార్పు జరిగిందా? అనే అంశాలపై చిత్ర బృందం

పవన్ కల్యాణ్ 33వ సినిమాకు రంగం సిద్ధం..

దర్శకుల రేసులో అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి..!



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవ, పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మళ్లీ వెండితెరపై సందడి చేయనున్నారనే దాని గురించి టాలీవుడ్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. రాజకీయాల్లో కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ సినిమాలకు దూరమవుతారని చాలామంది భావించారు. అయితే తన అభిమానుల కోసం మరో చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు ఆయన సిద్ధమవుతున్నారనే ప్రచారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. పవన్ కెరీర్‌లో 33వ సినిమాగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థపై నిర్మించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పవన్ కల్యాణ్, దిల్ రాజు కలయికలో వచ్చిన 'వకీల్ సాబ్' మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో పవన్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి పనిచేయబోతున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తన రాజకీయ, పాలనా బాధ్యతలకు ఇబ్బంది కలగకుండా పవన్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కాల్షీట్లు కేటాయించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పవన్ 33వ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇద్దరు ప్రముఖ దర్శకుల పేర్లు వినిపిస్తున్నాయి. వారిలో ఒకరు అనిల్ రావిపూడి కాగా, మరొకరు వంశీ పైడిపల్లి. కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో వరుస విజయాలు అందుకుంటున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం వెంకటేశ్, కల్యాణ్ రామ్ కలయికలో తెరకెక్కనున్న మల్టీస్టారర్ పనుల్లో బిజీగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు వంశీ పైడిపల్లి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నారు. ఈ ఇద్దరిలో పవన్ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఈ సినిమాలో పవన్ సరసన నటించే హీరోయిన్ విషయంలోనూ పలు పేర్లు తెరపైకి వస్తున్నాయి. 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రుక్మిణి వసంత్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమాలోనూ నటిస్తున్నారు. మరోవైపు 'ది రాజా సాబ్'తో ప్రేక్షకులను పలకరించనున్న మాళవిక మోహనన్ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే వీరిలో ఎవరినైనా హీరోయిన్‌గా ఎంపిక చేశారా? లేదా? అనే విషయంపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. పవన్ కల్యాణ్ 33వ సినిమాకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. దర్శకుడు, హీరోయిన్, చిత్రీకరణ ప్రారంభ తేదీ, కథాంశం వంటి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



నాతో క్షమాపణలు చెప్పించారు.. ఇప్పుడు అవే పనులు బహిరంగంగా చేస్తున్నారు: అనుపమ ఆవేదన!

ప్రముఖ టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియా వేదికగా పెట్టిన ఒక ఆవేదనభరితమైన పోస్ట్ ప్రస్తుతం సినీ వర్గాల్లోనూ, నెట్టింటనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మరియు ఆన్‌లైన్ వేదికలపై మనుషుల ప్రవర్తనలో కనిపిస్తున్న డబుల్ స్టాండర్డ్స్ తనను ఎంతగానో బాధిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎవరి పేర్లను నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె పంచుకున్న ఆ భావోద్వేగపు మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒకప్పుడు తాను చేసిన కొన్ని చిన్న చిన్న పనులను లేదా సాధారణమైన విషయాలను తీవ్రంగా తప్పుపట్టి, తనను నిందితులుగా భావించేలా చేసిన కొందరు వ్యక్తులే.. ఇప్పుడు అదే పరిస్థితుల్లో పాత్రలు తారుమారైనప్పుడు అవే పనులను బహిరంగంగా చేస్తుండటం విచిత్రంగా ఉందని ఆమె ఎత్తిచూపారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మనసారా మెచ్చుకోవడం వంటి చిన్న విషయాలను కూడా కొందరు కావాలనే తప్పుగా చిత్రీకరించారని, పదేపదే ఇతరులకు వివరణలు ఇచ్చుకునేలా చేసి తనను క్షమాపణలు చెప్పే దయనీయ స్థితికి నెట్టారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, గతంలో తాను చేస్తే తప్పుగా చూపించిన అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం, సంకోచం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని ఆమె అన్నారు. దీన్ని బట్టి చూస్తే సమస్య అసలు మనం ఏం చేశామన్నది కాదని, అది ఎవరు చేశారన్నదే ఇక్కడ ముఖ్యం అని తనకు స్పష్టంగా అర్థమైందని అనుపమ వాపోయారు. ఇక ఇదే సమయంలో తన సోషల్ మీడియా ఫాలోవర్స్ మరియు నెటిజన్లకు ఆమె ఒక విజ్ఞప్తి చేస్తూ.. తాను ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో బేరీజు వేస్తూ విశ్లేషణలు చేయవద్దని, అనవసరమైన ట్యాగ్‌లు, మెసేజ్‌లతో తనను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. తనకు సోషల్ మీడియా ప్రపంచానికి అతీతంగా నిజ జీవితంలో ఎన్నో సొంత బాధ్యతలు, వ్యక్తిగత పోరాటాలు ఉన్నాయని, కేవలం సోషల్ మీడియాలో ఆన్‌లైన్ ఇమేజ్ కోసం నటిస్తూ బతకలేనని ఆమె కుండబద్దలు కొట్టారు. కొద్ది రోజుల క్రితం తాను ఒక ప్రేమ వ్యవహారం మరియు వ్యక్తిగత కారణాల వల్ల తీవ్రమైన మానసిక ప్రశాంతత కోల్పోయానని అనుపమ స్వయంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సరిగ్గా అదే కోణంలో ఆమె ఈ తాజా పోస్ట్ పెట్టడంతో, అసలు ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై నెటిజన్లు రకరకాలుగా చర్చించుకుంటూ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు.



ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్‌పై కీలక అప్‌డేట్.. నవంబర్ 3 నుంచి మళ్లీ సెట్స్‌లోకి పాన్ ఇండియా స్టార్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస భారీ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఉండగా, వాటిలో దర్శకుడు హను రాఘవపూడితో చేస్తున్న 'ఫౌజీ' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. కొంతకాలం విరామం తర్వాత ఈ సినిమా చిత్రీకరణను తిరిగి ప్రారంభించేందుకు ప్రభాస్ సిద్ధమయ్యారు. ప్రస్తుతం 'కల్కి 2' చిత్రీకరణలో పాల్గొంటున్న ప్రభాస్.. త్వరలోనే 'ఫౌజీ' సెట్స్‌లోనూ అడుగుపెట్టనున్నారు. నవంబర్ 3, 2026 నుంచి ఈ సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇప్పటికే చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో మిగిలిన భాగాన్ని త్వరగా పూర్తి చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'ఫౌజీ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. ప్రభాస్ లుక్, సినిమా నేపథ్యం, యాక్షన్ అంశాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. దీంతో ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హను రాఘవపూడి ఈ సినిమాను పీరియాడిక్ నేపథ్యంలో భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. సాధారణ కమర్షియల్ కథలకు భిన్నంగా చారిత్రక నేపథ్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా బడ్జెట్ రూ.700 కోట్లకు పైగా ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రభాస్ పాన్ ఇండియా క్రేజ్, హను రాఘవపూడి దర్శకత్వ శైలి, భారీ తారాగణం సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం 'ఫౌజీ' చిత్రాన్ని 2027 మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళిక సిద్ధం చేసింది. షూటింగ్ తిరిగి ప్రారంభం కానుండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరగనుంది. అయితే చిత్రీకరణ, ఇతర నిర్మాణానంతర పనులు అనుకున్న సమయానికి పూర్తయితేనే ఈ విడుదల తేదీ సాధ్యమవుతుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,